జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 147 విశాఖపట్నం శుక్రవారం 11 ఫిబ్రవరి 2022 8 పేజీలు వెల : 5.00

# ఉగాదికి కొత్త జిల్లాలు

అమరావతి : కొత్త జిల్లాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. జిల్లాల పునర్విభజన సమీక్షలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఉగాది నాటికే కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉగాది నుంచే కొత్త జిల్లాలు ఏర్పాటు అవుతాయని సీఎం జగన్ ప్రకటించారు. సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉగాది నాటికి కొత్త జిల్లాలు ఏర్పాటు అవుతాయన్నారు. ఉగాది నుంచే కలెక్టర్లు, ఎస్పీల కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. దానికి సంబంధించిన సన్నాహాలు చేయాలని అధికారులను జగన్ ఆదేశించారు. ప్రస్తుతమున్న కలెక్టర్లు, ఎస్పీలకు కొత్త జిల్లాల బాధ్యతలు అప్పగించాలన్నారు. వీరికున్న అనుభవం కొత్త జిల్లాలకు ఉపయోగపడుతుందని సీఎం



అన్నారు. పరిపాలన సాఫీగా సాగడానికి వీరి అనుభవం ఉపయోగపడుతుందని సీఎం తెలిపారు. కొత్త జిల్లాలపై నోటిఫికేషన్ వచ్చిన రోజునుంచే ఓఎస్డీల హోదాలో కొత్త జిల్లాలకు కలెక్టర్లు, ఎస్పీలు బాధ్యతలు నిర్వహిస్తారన్నారు

రాష్ట్రంలోఇప్పుడున్న జిల్లాలకు అదనంగా 13 జిల్లాలను కలుపుతూ 26 జిల్లాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్ నియోజకవర్గానికొక జిల్లాను ఏర్పాటు చేశారు. కొత్త జిల్లాలపై నోటిఫికేషన్ వచ్చిన రోజునుంచే ఓఎస్డీల హోదాలో కొత్త జిల్లాలకు కలెక్టర్లు, ఎస్పీలు కొనసాగుతారని వెల్లడించారు.

**కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత.. యంత్రాంగం అంతా సమర్థవంతంగా పనిచేయాలి :** కొత్త జిల్లాలో పని ప్రారంభమైన తర్వాత ఎలాంటి అయోమయం ఉండకూడదని సూచించారు. పాలన సాఫీగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. దీనికోసం సన్నాహకాలను చురుగ్గా, వేగంగా, సమర్థవంతంగా మొదలు పెట్టాలన్నారు. వచ్చే ఉగాది నాటికి కొత్త జిల్లాల ఏర్పాటు జరగాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల విభజన, మౌలిక సదుపాయాల ఏర్పాటు, కొత్త భవనాలు వచ్చేలోగా యంత్రాంగం పనిచేయడానికి అవసరమైన భవనాల గుర్తించాలని అధికారులకు సూచించారు సీఎం జగన్.

# ఘనంగా స్నేహసంస్థల చైర్మన్ కటికల శివభాగ్యారావు జన్మదిన వేడుకలు...

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనుల రాజ్యాధికారం లక్ష్యంగా స్నేహ సంస్థలను స్థాపించి పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ బహుజనుల గొంతుకగా మీడియా సంస్థలు నెలకొల్పి బహుజనాభివృద్ధికి తోడ్పడుతున్న స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని స్నేహ సంస్థల కేంద్ర కార్యాలయం లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శివ భాగ్యారావు కేక్





కట్ చేయగా,పలువురు అంబేద్కర్ టివి డైరెక్టర్లు, స్నేహ సంస్థల సిబ్బంది, ప్రజాపాలన పత్రిక సిబ్బంది పుష్పగుచ్ఛాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివ భాగ్యారావు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారమే తన ఏకైక జీవిత లక్ష్యమని,అందుకు సహాయ సహకారాలు అందిస్తోన్న తన కుటుంబ (మిగతా 7లో..)

# ముగిసిన తొలి దశ పోలింగ్..



ఉత్తరప్రదేశ్ : ఉత్తరప్రదేశ్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ లోని 58 నియోజకవర్గాల్లో తొలివిడతలో ఎన్నికలు జరిగాయి. ఉదయం 6 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల దగ్గర ఓటర్లు పోటెత్తారు. మహిళలు , యువత కూడా ఉత్సాహంగా ఓటు వేసేందుకు ముందుకొచ్చారు. దేశమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఉత్తరప్రదేశ్ తొలిదశ ఎన్నికలు ఇవాళ ప్రారంభమయ్యాయి. తొలి విడత పోలింగ్‌కు గురువారం ముందురోజు నాటికి ఉత్తరప్రదేశ్‌లో భద్రతా ఏర్పాట్లు చేశారు. 403 అసెంబ్లీ స్థానాలక గానూ ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇందులో భాగంగా 11 జిల్లాల్లోని 58 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. మొదటి దశ ఓటింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది.తొలిదశలో ఇవాళ ముజఫర్‌నగర్, ఘజియాబాద్, మీరట్, షామ్లి, బాగ్‌పత్, గౌతమ్‌బుద్ధ్ నగర్, హాపూర్, బులంద్ షహర్, అలీఘర్, మధుర, ఆగ్రాల్లో పోలింగ్ కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. కోవిడ్ సంక్రమణ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద థర్మల్ స్కానర్లు, హ్యాండ్ శానిటైజర్లు ఏర్పాటు చేశారు. సిబ్బంది కోసం అవసరమైన గ్లౌజులు, ఫేస్ మాస్కులు, ఫేస్‌షీల్డ్‌లు, పీపీఈ కిట్లు అందుబాటులో ఉంచారు. (మిగతా 2లో..)

# మీ వెంట మేమున్నాం..

## ముస్లిం మహిళల పోరాటంపై ప్రధాని మోడీ ప్రశంసలు..

అమరావతి : వివాదం కొనసాగుతున్న సమయంలో ప్రధాని మోడీ ముస్లిం మహిళల పోరాటాన్ని ప్రశంసించారు. ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్ పూర్ లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ముస్లిం మహిళల గౌరవాన్ని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం ట్రిపుల్ తలాఖ్‌ను నిషేధించిన విషయాన్ని గుర్తు చేశారు. ముస్లిం మహిళల అభివృద్ధి, హక్కులను అడ్డుకునేందుకు కొత్త మార్గాలను వెతుక్కుంటున్నారని ప్రతిపక్షాలను విమర్శించారు. యూపీలో ముస్లిం మహిళలు అణచివేతకు గురికాకూడదని కోరుకుంటే బీజేపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఉండడం అవసరమన్నారు. వారి జీవితంలో యూపీ



లోని సహరాన్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి, శతాబ్దాల నాటి ఆచారానికి వ్యతిరేకంగా చట్టం తీసుకొచ్చినందుకు ముస్లిం మహిళలు తమ ప్రభుత్వాన్ని మెచ్చుకున్నారని అన్నారు. ముస్లిం మహిళలను ట్రిపుల్ తలాఖ్ నుంచి బీజేపీ కాపాడింది. ఇప్పుడు ముస్లిం మహిళలు స్వేచ్ఛగా బీజేపీ ని సమర్థిస్తున్నారు. దీంతో ప్రత్యర్థుల కడుపు మండుతోంది. కానీ, ప్రతి ముస్లిం మహిళకు మేము మద్దతుగా ఉంటామని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. యూపీలో తొలి దశ ఎన్నికలకు పోలింగ్ జరుగుతున్న రోజే ప్రధాని కీలక అంశంపై మాట్లాడడం గమనార్హం. ప్రతిపక్షాల వారసత్వ రాజకీయాలను ప్రధాని తన ప్రసంగంలో విమర్శించారు. కరోనా మహమ్మారి సమయంలో వారు గనుక అధికారంలో ఉండి ఉంటే టీకాలు మీకు చేరేవి కావు. ఎక్కడో అక్కడ అమ్మేసుకునేవారు. పేదలు గూడు పొందాలనుకుంటే, రూ.5 లక్షల వరకు ఆస్పత్రుల్లో ఉచిత చికిత్స పొందాలనుకుంటే యూపీలో బీజేపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి ప్రధాని మోడీ ఉత్తర్ ప్రదేశ్ ఓటర్లకు పిలుపునిచ్చారు.

# కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం..

**బావిలోకి దూసుకెళ్లిన కారు..**



కర్నూలు: ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో దారుణం జరిగింది. ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయిన కారు.. అదుపుతప్పి బావిలోకి పడిపోయింది. ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామ దగ్గర ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. హ్యూందాయ్ క్రెటా కారు కర్నూలు నుంచి ఎమ్మిగనూరు మీదుగా వెళ్తోంది. ఎర్రకోట గ్రామం సమీపంలో ముందుగా ఉన్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నించారు. ఆ సందర్భంలో కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. అలా పక్కనే ఉన్న బావిలోకి పడింది. (మిగతా 2లో..)

# పదో తరగతి, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ పదో తరగతి, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ గురువారం విడుదలైంది. టెన్త్, ఇంటర్ పరీక్షల షెడ్యూలను మంత్రులు ఆదిమూలపు సురేష్, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి విడుదల చేశారు. ఇంటర్మీడియట్ పరిక్షల షెడ్యూల్: మార్చి 11 నుంచి 31 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరిక్షలు, ఏప్రిల్ 8 నుండి 28 వరకు ఇంటర్మీడియట్ బోర్డు పరిక్షలు జరుగుతాయని ఏపి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. 1456 సెంటర్లలో ఈ పరిక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మొదటి సంవత్సరం 5,05,052 మంది విద్యార్థులు, రెండో సంవత్సరం 4,81,481 విద్యార్థులు (మిగతా 2లో..)

# నెలాఖరులో గుడ్ న్యూస్ వింటాం: చిరంజీవి

అమరావతి: ఏపీలో సినిమా టికెట్ల వివాదానికి ఫుల్‌స్టాప్ పడే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్ని పరిస్థితులకు శుభం కార్డు వేసేందుకు టాలీవుడ్ ప్రముఖులు ముందడుగు వేశారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ ప్రముఖులు గురువారం ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో భేటీ అయిన విషయం తెలిసిందే. చిరంజీవి, ప్రభాస్, మహేష్, రాజమౌళి, కొరటాల శివతో పాటు



పలువురు ఈ సమావేశానికి హాజరయ్యారు.సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన చిరంజీవి.. సీఎం జగన్ నిర్ణయం ఎంతోషాన్ని ఇచ్చిందని చిరంజీవి అన్నారు. టికెట్ ధరలపై ఇక శుభం కార్డు పడినట్లు తాము భావిస్తున్నామని చెప్పారు. చిన్న సినిమాలకు కూడా ఐదో షోకు అనుమతివ్వడం మంచి పరిణామమని చిరు అన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి ఇంకా మాట్లాడుతూ.. 'సమస్యల పరిష్కారానికి సంబంధించి ఈనెలాఖరులోనే జీవో వస్తుందని భావిస్తున్నాము. మంత్రి పేర్ని నాని చొరవతో ఈ సమస్యలకు శుభంకార్డు పడింది. హైదరాబాద్ తరహాలో విశాఖలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేయాలని (మిగతా 2లో..)




## జిల్లా కేంద్రం కోరుతూ దివ్యాంగుల దీక్ష




నరసాపురం, ఫిబ్రవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో 10వ రోజు గురువారం నరసాపురం నియోజకవర్గ దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు బడుగు సుబ్బారావు, పి. నరేష్, వై. కృష్ణ, కె.రవిప్రసాద్, వై.మసేనమ్మ, జిరామాంజనేయులు, జి.నాగేశ్వరరావు, ఎ.శ్రీకాంత్, కెఎన్ఆర్, పి బాలు, జి శ్రీనివాసరావు, వీ.రాధాకృష్ణ, కోరాడ పాపారావు లు రిలే నిరాహార దీక్షలో పాల్గొనగా అఖిలపక్ష జేఏసీ నేతలు ఈ దీక్షా శిబిరంలో పాల్గొని వీరికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ నేతలు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి డివిజనల్ కేంద్రంగా కొనసాగుతూ అన్ని అర్హతలూ ఉన్న నరసాపురంను కాదని వేరే ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడం దుర్మార్గ చర్య అని అన్నారు. జిల్లా కేంద్రంగా నరసాపురంను ప్రకటించాలని కోరుతూ అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేయాలని అన్ని విధాలుగా వెనుకబడిన ప్రాంతమైన నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు నెక్కంటి సుబ్బారావు, పొత్తూరి రామరాజు, బొమ్మిడి నాయకర్, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, నెక్కంటి క్రాంతి కుమార్, చెన్నా రమేష్ పోలిశెట్టి సాంబ, వన్నెంరెడ్డి శ్రీనివాస్, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, తాడివాడ రమేష్, అధికారి ఏసు, కంచర్ల నాగేశ్వరరావు, కడిమి ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు గన్నవరం ఎమ్మెల్యే వంశీ ఆర్థిక సహాయం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి10:విజయవాడ రూరల్ నిడమానూరు గ్రామానికి చెందిన రేష్మ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ గారు ఉన్నత చదువు నిమిత్తం10వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందజేశారు ఆమె తల్లిదండ్రులు రేష్మ చదువుకు ఆర్థికంగా సహాయం చేయమని ఎమ్మెల్యే వంశీ గారిని అడుగగా ఆయన వెంటనే స్పందించి 10 వేలు ఆర్థికసహయాన్ని వారి సొంత నిధులనుండి అందజేయడం జరిగింది ఈ మొత్తాన్ని గ్రామ పార్టీ కన్వీనర్ పరిమి వంశీ, మాజీ సర్పంచ్ పరిమి రమేష్ గారి చెతులమీదుగా అందజేయడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ శీలం రంగారావు గారు,స్థానిక రైతు నాయకులు పరిమి విష్ణు గారు పాల్గొన్నారు.

## మందిర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



పామర్రు, ,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి10: కృష్ణా జిల్లా,పామర్రు నియోజకవర్గం,పమిడిముక్కల మండలం మండలంలోని ఐనపూరు గ్రామంలో శ్రీ వేణుగోపాల కృష్ణ మందిర ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని 50,000/-?? రూ విరాళాన్ని మందిర కమిటీ వారికి అందజేసిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుశ్రీ కైలే అనిల్ కుమార్మరియు పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులుశ్రీ కొలుసు పార్థసారథి కార్యక్రమంలో పాల్గొన్న మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మందిర కమిటీ వారు....

## దత్తసాయి సన్నిధిలో పేదలకు అన్నదాన కార్యక్రమం



చిలకలూరిపేట :(ప్రజా పాలన) పట్టణ ములోని సుబ్బయ్యతోట లో శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో వేంచేసి యున్న శ్రీ దత్త సాయి సన్నిధిలో లో పరమ పవిత్రమైన మాఘ మాసం గురువారం సందర్భముగా దత్తసాయి కి సహస్ర నామ పుష్ప అర్చన జరిగింది, అనంతరం 100 మంది పేదలకు అన్న సంతర్పణ దాతల సహకారంతోజరిగింది.ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ ఆకలి గొన్న వారికి అన్నం పెట్టాలయ్య అన్న సాయి సూక్తి ని ఆధారం చేసుకుని,బాబా ఆశీస్సులతో దాతల సహకారం తో గత 11 సంవత్సరాలు గా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు,ఈ పూజ కార్యక్రమంలో దాతలు కుమారి సాయి అశ్విని,వెంకట నాగ వినయ్ కుమార్ పట్టణ ప్రముఖులు కొత్తూరి హనుమంతరావు, మానేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తొలి దశ పోలింగ్..

(మొదటి పేజీ తరువాయి)

తొలిదశ పోలింగ్ జరగనున్న 11 జిల్లాల్లోనూ 50 వేలమంది పారా మిలిటరీ సిబ్బందిని మొహరించారు. పోలింగ్ పార్టీలను కూడా ఓటింగ్‌కు పంపించడంతోపాటు ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. కరోనా దృష్ట్యా, పోలింగ్ కేంద్రాల వద్ద గరిష్ట సంఖ్యలో ఓటర్లు 1,250కి చేరుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.58 అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 2.28 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.24 కోట్ల మంది పురుషులు, 1.04 కోట్ల మంది మహిళలు, 1,448 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. తొలి దశ ఎన్నికల్లో 58 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 623 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, వారిలో 73 మంది మహిళా అభ్యర్థులు. మొదటి దశలో 26,027 పోలింగ్ కేంద్రాలు, 10,853 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 467 ఆదర్శ్ పోలింగ్ స్టేషన్లు, 139 మహిళా కార్మికులు పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.పోలింగ్ పర్యవేక్షణ కోసం ప్రతి జిల్లాలో 50 శాతం పోలింగ్ స్థలాల్లో ప్రత్యక్ష ప్రసార వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని జిల్లా ఎన్నికల అధికారి, ప్రధాన ఎన్నికల అధికారి, మూడు స్థాయిలలో భారత ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన సంఖ్యలో పారామిలటరీ బలగాలను మోహరించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పారామిలటరీ బలగాలను మోహరించడంతోపాటు ఈవీఎంల స్ట్రాంగ్ రూం భద్రత బాధ్యతను కూడా పారామిలటరీ బలగాలకు అప్పగించారు.ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు 7,057 భారీ వాహనాలు, 5,559 తేలికపాటి వాహనాలు, 1,20,876 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. ఎన్నికల్లో మొత్తం 26,027 పోలింగ్ కేంద్రాలకు ఓటింగ్‌కు అవసరమైన ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, వివిధ జిల్లాల్లో తగినన్ని ఈవీఎంలు, వీవీప్యాట్‌ల కోసం ఏర్పాట్లు చేశారు. ఈవీఎం, వీవీప్యాట్‌లలో ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు వీలుగా అన్ని జిల్లాల్లో సాంకేతిక శిక్షణ పొందిన సిబ్బందికి ఏర్పాట్లు చేశారు.ఇదిలావుంటే, ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ప్రధానంగా పోటీ భారతీయ జనతా పార్టీ, బహుజన సమాజ్ వాదీ, సమాజ్‌వాదీ పార్టీల మధ్యే ఉండనుంది. 2017లో జరిగిన ఎన్నికల్లో తొలి దశ పోలింగ్ జరుగుతున్న ఈ 58 స్థానాల్లో 53 స్థానాల్ని అధికార పార్టీ బీజేపీ కైవసం చేసుకుంది. ఫిబ్రవరి, 14న రెండవ దశ, ఫిబ్రవరి 20న మూడవ దశ, ఫిబ్రవరి 23 న నాలుగవ దశ, ఫిబ్రవరి 27వ తేదీన ఐదవ దశ, మార్చ్ 3న ఆరవ దశ, మార్చ్ 7 న ఏడు దశ పోలింగ్ జరగనుంది.

## అంతర్వేది ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, ఫిబ్రవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) పంటిరేవు వద్ద గురువారం అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పంటురేవు వద్ద గోదావరి నదిపై నరసాపురం నుండి సఖినేటిపల్లి రేవుకు వెళ్లే పంటులను శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ అంతర్వేది ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో ఫిబ్రవరి 8వ తేదీనుండి 17వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి తిరుకళ్యాణ మహోత్సవాలు నిర్వహించటం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాలకు హాజరు అయ్యే అవకాశం ఉందని నరసాపురం మీదుగా పెద్ద సంఖ్యలో భక్తులు అంతర్వేదికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుంటారని అన్నారు గోదావరి నదిపై ప్రయాణించేందుకు అనుమతి ఉన్న పంటులపై మాత్రమే భక్తుల రాకపోకలను అనుమతించాలని పరిమితికి మించకుండా ఉండాలన్నారు. అనధికార బోట్లు, పంటులపై అధికారులు గట్టి నిఘా ఉంచాలని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని శాసనసభ్యులు అధికారులను ఆదేశించారు. రేవులవద్ద గజఈత గాళ్లను అందుబాటులో ఉంచాలని, అత్యవసరమందులతో ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, తాగునీటికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా వాటర్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆయా శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. భక్తుల మనోభావాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు ఉండాలని ఆయన ఆదేశించారు. భక్తుల రాకపోకలను గమనిస్తూ వారికి తగుసలహాలు, సూచనలు అందించేందుకు అన్నిశాఖల అధికారులు, సిబ్బందితో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కరోనా వైరస్ దృష్టిలో పెట్టుకుని భక్తులు అన్ని రక్షణ చర్యలు తీసుకోనేలా చూడాలన్నారు. సుమారు 90 లక్షల రూపాయల నిధులతో అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు రహదారి నిర్మాణం చేపట్టామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2 వంటులను ప్రారంభించామని త్వరలోనే వశిష్ఠవారధి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర పాలక మండలి సభ్యులు పిడి రాజు, బర్రి శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, దవెజి, భూసారపు జయ ప్రకాష్, దొంగ మురళీకృష్ణ, కోటిపల్లి దొర్రయ్య, వల్లభుని శేఖర్, పప్పుల రామారావు, కడలి రాంబాబు, చామకూరి నాగేశ్వరరావు, బులిమస్థాన్, రుద్రరాజు పెద్దిరాజు, పాలపర్తి బోసు, కడలి పెద్దిరాజు, పోలిశెట్టి గోపీనాథ్, చల్లారావు, కౌన్సిలర్ మల్లాడి శేషవేణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: మహిళా నేతలు




చిలకలూరిపేట (ప్రజా పాలన) పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా , చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి , చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి , టౌన్ మహిళా మహిళా అధ్యక్షురాలు అద్దంకి అనితా బాయి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూరోజురోజుకీ ప్రజలలో మార్పు వస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, దుర్మార్గాలు, అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ ఏ పిలుపునిచ్చినా జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం అడ్డుకోవడమే ధ్యేయంగా పోలీసులను ఉపయోగిస్తోందని అన్నారు. దిశ చట్టాన్ని అమలు చేయలేని జగన్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి దుర్మార్గంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దిశ చట్టాన్ని అమలు చేయాలని, లేని పక్షాన తెలుగుదేశం పార్టీ ప్రత్యక్ష ఆందోళనకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.కర్ణాటకలో విద్యార్థినులు బురఖా/హిజాబ్ ధరించి విద్యాసంస్థలకు రావడాన్ని అడ్డుకుని వివాదం సృష్టించడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందన్నారు, దేశ భవిష్యత్తును నిర్మాణం చేయాల్సిన విద్యాసంస్థలలో నేడు మతం పేరుతో స్వేచ్ఛ, సమానత్వం హరించి, అభద్రత, ఆందోళలకు కారణం కావడం బాధాకరం. ఇది దేశం మొత్తం ఆలోచించాల్సిన విషయం. ఇది కేవలం ముస్లిం బాలికల బురఖా సమస్య కాదు. దేశంలోని విద్యాసంస్థలలో స్వేచ్ఛ, స్వతంత్రం, పిల్లల విచక్షణ జ్ఞానం, ఆలోచన శక్తిని దెబ్బతీసే దుశ్చర్య. ఇటువంటి విషయాల్లో ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలి . ఏది మంచి... ఏది చెడు అని ఆలోచించాలని హితవు పలికారు. అదే విధంగారాష్ట్రంలో ప్రతిరోజు మహిళలపై ఏదో ఒక అఘాయిత్యం జరుగుతూనే ఉన్నా, చట్టాల పేరు చెప్పుకుంటూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. దశ దిశ లేని చట్టాన్ని తక్షణమే అమలు చేసి అన్యాయానికి గురైన మహిళలు, యువతులు, విద్యార్థినులు కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. పట్టపగలు నడిరోడ్డుపై విద్యార్థినులు, యువతులు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, దిశ చట్టం తెచ్చామని, నిందితులను శిక్షిస్తామని చెబుతున్నారే గాని, ఎక్కడా అది అమలు కావడంలేదన్నారు. చట్టం లేకుండానే దిశ యాప్ పేరుతో పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పలు మహిళలు పాల్గొన్నారు.

## అంజుమన్ ఏ ఇస్లామియా అధ్యక్ష పదవికి నామినేషన్ల పర్వం



పొన్నూరు ఫిబ్రవరి10( ప్రజాపాలన ప్రతినిధి) :పొన్నూరు ప్రాంతంలో ఉన్న అంజుమాన్ ఏ ఇస్లామియా ముస్లిం సంస్థ అధ్యక్ష పోటీకి గురువారం నామినేషన్ల పర్వం కొనసాగింది. అధ్యక్ష పోటీలో ఎస్ కె నాజర్, ఎస్.కె మాము, ఎస్.కె తజ్ ముల్ బేగ్ లు పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో గురువారం నామినేషన్లను పోటీలో ఉన్న ఎస్.కె నాజర్ ఎస్.కె మామూలు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిద్దరూ ముస్లిం సాంప్రదాయాల ప్రకారం మత పెద్దలతో ప్రార్థనలో గావించి తమ మద్దతుదారులతో వెళ్లి అంజుమన్ ఏ ఇస్లామీయ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ శరత్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం అధ్యక్ష పోటీలో ఉన్న ఎస్ కె తాజ్మల్ బేగ్ నామినేషన్ దాఖలు చేస్తారని ఆయన వర్గీయులు తెలిపారు.

## పదో తరగతి, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. మొత్తం 9,86,533 మంది విద్యార్థులు ఈ పరిక్షలు రాయనున్నారని తెలిపారు. పదో తరగతి పరిక్షల షెడ్యూల్: టెన్త్ పరీక్షల తేదీలను మంత్రి ఆదిమూలపు సురేష్ విడుదల చేశారు. 2022 సంవత్సరం మే 2 నుంచి మే13 వరకు పదో తరగతి పరిక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మొత్తం 6,39,805 మంది విద్యార్థులు పదోతరగతి పరిక్షలు రాయనున్నారని తెలిపారు.

## నెలాఖరులో గుడ్ న్యూస్ వింటాం: చిరంజీవి

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తున్నట్లు జగన్ అన్నారు. సీఎం నిర్ణయానికి తమవంతు సహకారం ఉంటుంది. మొత్తం మీద సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయి. సామరస్య పూర్వకంగా సమస్యలు పరిష్కరించుకుంటాము' అని చిరు చెప్పుకొచ్చారు. టాలీవుడ్ ప్రముఖులంతా ఒక్కసారిగా రంగంలోకి దిగేసరికి ఇన్ని రోజుల వివాదానికి చెక్ పడినట్లు కనిపిస్తోంది.

## కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ఇది గమనించిన స్థానిక ప్రజలు.. 100 కు కాల్ చేసి సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. బావిలో పడిపోయిన కారును బయటకు తీశారు.ప్రమాదంపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోడుమూరు కు చెందిన దశరథరామిరెడ్డి భార్య సుజాత రెడ్డి పేరు మీద ఉన్న కారు.. ఎమ్మిగనూరు లో ఉన్న పేషెంట్‌ను తీసుకువచ్చేందుకు హ్యుందాయ్ క్రెటా కారులో డ్రైవర్ రామాంజి వెళ్ళాడు. ఎర్ర కోట దగ్గర మరో వాహనాన్ని ఓవర్టేక్ చేయబోగా.. కారు అదుపు తప్పింది. అదే సమయంలో బ్రేక్ ఫెయిల్ అయ్యింది. కరెంట్ పోల్‌ను డీకొని.. పక్కనే ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. స్పీడుమీదున్న కారు ఒక్కసారిగా బావిలోకి దూసుకెళ్లడంతో 15 మీటర్ల లోతులో మట్టిలో ఇరుక్కుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, గజ ఈతగాళ్లను రప్పించి కారుకు తాడును కట్టి జేసీబీ సాయంతో బయటకు తీశారు. కాగా, కారు డ్రైవర్ రామంజి మృతి చెందాడు. కారులో ఎక్కువ మంది లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామస్తుల సహకారంతో రెస్క్యూ ఆపరేషన్ లు అతి త్వరగా ముగించగలిగారు పోలీసులు.

## ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకపోతే ఆందోళన ఉధృతం




నరసాపురం, ఫిబ్రవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి, నిరుద్యోగులను ఆదుకో వాలని డిమాండ్ చేస్తూ తెలుగు యువత, తెలుగునాడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో తెలుగు యువత నరసాపురం పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి బురిడి రవిబాబు మాట్లాడుతూ ఏటా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని పాదయాత్రలో వాగ్దానం చేసిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పి యువతను మోసం చేశారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో ఉద్యోగాలు లేని జాదూ క్యాలెండర్ను విడుదల చేసి నిరుద్యోగుల నోట మట్టి కొట్టారని రవిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతూ ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్న ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని రవిబాబు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, ఉండి నియోజకవర్గాలకు చెందిన తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వెనుకాడదు: పేర్ని నాని

మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వెనుకాడదని, అవసరమైన చోట విద్యుత్ ఉపకేంద్రాలు నిర్మిస్తూ మచిలీపట్నం నియోజకవర్గంలో విద్యుత్ అంతరాయ సమస్యల పరిష్కారానికి అలుపెరగని కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) ప్రకటించారు. గురువారం ఆయన మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 34 వ డివిజన్ చెంపా చెరువు సమీపంలోని నూరుద్దీన్ పేటలో రూ 1.88 కోట్లతో నూతనంగా నిర్మించనున్నఇనగుదురు 33/11 కె వి ఏ సబ్ స్టేషన్ కు భూమిపూజ నిర్వహించి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని



మాట్లాడుతూ, గత కొంతకాలంగా రాజుపేట చింతచెట్టు పరిసర ప్రాంతంలో విద్యుత్ లోడ్ అధికమవ్వడంతో నడి వేసవి, మొహరం దుఃఖదినాలలో విద్యుత్ సరఫరాకు పలుమార్లు అంతరాయం కలుగుతుందన్నారు. ఒక్కసారి అకస్మాతుగా ట్రాన్స్ ఫార్మర్లు పేలిపోవడం, అర్ధరాత్రి వేళ విద్యుత్ తీగలు రోడ్లపై తెగిపడటం, తెల్లవార్లూ లో– ఓల్టేజీ సమస్యతో ప్రజలు సతమతవుతూ ఏళ్లతరబడి స్థానికులు కరెంటు కష్టాలు పడేవారని గుర్తుచేశారు. విద్యుత్ శాఖ సిబ్బంది సైతం నిత్యం ఇక్కడ మరమ్మతుల పనులు చేసస్తూ తలమునకలయ్యేలా ఉండేవారని అన్నారు. ఇనగుదురు నూతన విద్యుత్ ఉపకేంద్రం స్థాపన ద్వారా 33 కె వి లైన్ 3 కిలోమీటర్లు , 11 కె వి లైన్లు 1.1 కిలోమీటర్లు మూడు పేటలలో విస్తరించనుందని తద్వారా జలాల్ పేట, నూరుద్దీన్ పేట, ఫతుల్లా బాద్, దేశాయిపేట, చింతగుంటపాలెం, రాజుపేట, వర్రే గూడెం ప్రజలకు 24 గంటల విద్యుత్ సరఫరా సౌకర్యం ఏర్పడ నున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్య ఉందని సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నాటి కౌన్సిలర్ , ప్రస్తుత 33 వ డివిజన్ కార్పొరేటర్ మీర్ మహమ్మద్ సయ్యద్ ( అస్గర్ అలీ ) 2015 సంవత్సరంలోనే తన దృష్టికి తెచ్చారని , ఆ తర్వాత 34 వ డివిజన్ కార్పొరేటర్ బడే రేవతి భాను తేజ ఇదే సమస్య తీవ్రతను పలుమార్లు చెప్పారని మంత్రి అన్నారు. ఇనగుదురు 33/11 కె వి ఏ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా మరో 40 సంవత్సరాల పాటు విద్యుత్ అంతరాయం సమస్యలు ఈ ప్రాంతంలో ఉత్పన్నం కావని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆ నిధులను మంజూరు చేశారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికు మంత్రి పేర్ని నాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ , ముడా చైర్ పర్సన్ బొర్రా కనకదుర్గా నాగలక్ష్మి భవాని విఠల్, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవిత థామస్ నోబుల్, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ షేక్ అచ్చాబా ( ముస్తఫా ) , మచిలీపట్నం మాజీ మునిసిపల్ ఛైర్మెన్ షేక్ సలార్ దాదా, విద్యుత్ శాఖ డి ఇ సాంబశివరావు, ఎస్ ఇ శివ ప్రసాద్ రెడ్డి, ఇంజినీర్లు రవి కిషోర్, వెంకట కృష్ణారెడ్డి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు న్యాయం జరిగేంత వరకు నిరాహార దీక్షలు

బద్వేల్,ప్రజాపాలన ప్రతినిధి : దళితుల ఇళ్ల స్థలాలను ఆక్రమించి చేయడం దుర్మార్గమైన చర్య అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడ కె.సి.మునెయ్య డిమాండ్ చేశారు. గురువారంనాడు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. రిలే నిరాహార దీక్షకు పూలే అంబేద్కర్ రాజ్యాదికారి సమితి కన్వీనర్ ముండ్లపాటి పిచ్చయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పడిగ వెంకట రమణయ్య, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కో కన్వీనర్ కేశవయ్య, మండల కన్వీనర్ ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామ పొలంలో సర్వే నెంబర్ 17 79/2 లో 50, 51, 79 ప్లాట్ నెంబర్ లు దళితులకు 10 సంవత్సరాల ఇవ్వడం జరిగింది అని దానిని వాళ్ళు వేసుకొని ఉన్నారని ఇటీవల అగ్ర కులస్తులు వాళ్లు ఆ ప్లాట్ పై కన్నేసి పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఈ విషయమై నాయకులు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోగా అగ్రకులస్తులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఇది అన్యాయమైన చర్య అని వారు అన్నారు. దళితులకు న్యాయం జరిగేంత వరకు నిరాహార దీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునయ్య చంటయ్య చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి అప్పలరాజును భర్తరఫ్ చేయాలి

### ఖాకీల పట్ల చులకన భావం సరికాదు: కాశి నవీన్



రాజమహేంద్రవరం, ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి 10: శాంతి భద్రతలను పరిరక్షించే పోలీసులపై మంత్రి సిదిరి అప్పలరాజు దురుసు ప్రవర్తన దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ అన్నారు.ఖాకీలపై జులుం ప్రదర్శించిన అప్పలరాజుపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గం నుండి అప్పలరాజును భర్తరఫ్ చేయాలని అన్నారు.పోలీసు ఉద్యోగుల సంఘం ఇలాంటి సంఘటనలను చూస్తూ ఊరుకుంటే మంత్రుల ఆగడాలకు అదుపు లేకుండా పోతుందని అన్నారు.చట్టం ముందు ఎవరైనా ఒకటేనని,అధికారంలో ఉన్న మంత్రి కాబట్టి పోలీసు సంఘం మౌనం వహించడం సరికాదన్నారు.ఈ విషయంపై ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పందించాలని కాశి నవీన్ కుమార్ కోరారు.జగన్ ప్రభుత్వం వస్తే రౌడీరాజ్యం ఏలుతుందనడానికి ఇదొక నిదర్శనమని అన్నారు. ప్రజా సేవకులైన ఉద్యోగులను చులకనగా చూస్తూ దౌర్జన్యాలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిదానికి జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# పరిశుభ్రత...మన బాధ్యత: అంబటి

సత్తెనపల్లి, ప్రజాపాలన : పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యతని, క్లీన్ సత్తెనపల్లిగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేద్దామని శాసనసభ్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం 5వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ సలీమ్ ఆధ్వర్యంలో డస్ట్ బిన్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ.. పారిశుధ్యం మెరుగు




పరిచేందుకు, చెత్త నుండి సంపద తయారు చేసేందుకు వ్యర్థాలను వేరు చేయటం నిరంతర ప్రక్రియ అన్నారు. వ్యర్థాల నిర్వహణపై గృహిణులకు స్పష్టమైన అవగాహన కలిగిన కలిగి ఉండాలన్నారు. తడి పొడి చెత్త గురించి మీకు వివరించిన తర్వాతే నేరుగా మీకు పిల్లలు ఇవ్వాలనుకున్న మన్నారు తద్వారా మన లక్ష్యం నెరవేరుతుంది అన్నారు ప్రతి గృహిణి దీనికి సహకరించాలని సూచించారు. గృహావసరాల తర్వాత వచ్చే వ్యర్థాలను పునర్వినియోగం ద్వారా సంపద, గ్యాస్, విద్యుత్ ..తయారు జరుగుతుందన్నారు. పొడి చెత్త నుంచి కూడా ఆదాయం సమకూరుతుందని ప్రజలు సహకరించాలని సూచించారు.కమిషనర్ కొలిమి షమ్మీ మాట్లాడుతూ ప్రతి వార్డు లోనూ దాతల సహకారంతో డస్ట్ బిన్ లను అందిస్తున్నామన్నారు. ఇది మన శాసన సభ్యులు వారి ఆలోచన అన్నారు. డస్ట్ బిన్ లను మీకు అందిస్తున్న ఉద్దేశాన్ని తెలుసుకొని మీ నివాసాలలో వచ్చే వ్యర్థాలను వేరు చేసి స్వచ్ఛ సత్తెనపల్లి కి సహకరించాలన్నారు. అనంతరం స్థానిక వార్డు కౌన్సిలర్ సలీమ్ ఆధ్వర్యంలో మహిళలకు రెండు రకాల డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, నాయకులు పెద్దింటి వెంకటేశ్వర్లు,సంకుల తిరుపతి రావు(తిరుమల), కోఆప్సన్ సహారా మౌలాలి, బచ్చు. మనోహర్ గారు, న్యాయవాదులు శివనాగేశ్వరరావు, చుక్కా మోషే , సచివాలయ సిబ్బంది, వాలంటియర్లు, అన్ని వార్డుల ఇంచార్జీలు పాల్గొన్నారు.

## ఆవిర్భావం దశ నుంచి ఉన్న నాయకులను మరిచిన జనసేన పార్టీ

రాజమహేంద్రవరం (సిటీ) ప్రజా పాలన ప్రతినిధి: ఈ సందర్భంగా జనసేన నాయకుడు అల్లాటి రాజు మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం దశ నుంచి నేను ఉన్నాను, నేను పార్టీకి ఫస్ట్ నుంచి జెండా పట్టుకుని తిరిగాను నేను పార్టీలో వచ్చినప్పుడు కొంత మంది జనసైనికులు మాత్రమే ఉన్నారు. నేను రాజమండ్రి నగరంలో పార్టీ బలోపేతానికి నగరంలో కొన్ని వార్డులో నా సొంత డబ్బులతో ఎన్నో కార్యక్రమాలు చేశాను, అయినా ఇప్పటి వరకు జనసేన పార్టీ నాయకులు నన్ను గుర్తించలేదు, నేను రాజమండ్రిలో జన సైనికుడుగా ఎన్నో కార్యక్రమాలు చేశాను, పార్టీ కోసం ఎంతో కృషి చేశాను, కానీ జనసేన పార్టీ నాయకులు నాకు ఎటువంటి గుర్తింపు గాని ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు పార్టీలో కష్టపడి పని చేసేవారికి ఇటువంటి అవమానం జరగడం బాధాకరం, నేను పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాను కానీ నాయకులకు తెలియకపోయినా మా వార్డు ప్రజలకు, రాజమండ్రి లో ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులకు, చిరంజీవి అభిమానులకు, జనసేన శ్రేయోభిలాషులకు తెలుసు అది ఒకటి చాలు నాకు ఇకనైనా రాష్ట్ర అధినాయకత్వం మరియు జిల్లా నేతలు మాలాగా కష్టపడే వారికి గుర్తింపు ఇవ్వాలని జన సైనికుడిగా అల్లాటి రాజు కోరారు.





## ఘనంగా లక్ష్మీ నృసింహుని తిరువీధి ఉత్సవం



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి:స్థానిక సింహాచల నగర్లో వేంచేసియున్న శ్రీ వరాహా లక్ష్మీ నృసింహస్వామి వారి చందన యాత్ర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి తిరువీధి గరుడ సేవ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ తిరువీధి ఉత్సవాన్ని ఆలయ ధర్మకర్తలు కె.సూర్య సింహాచలం, కె. నాగేశ్వరరావు, ఎపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం ఆలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి తిరువీధి ఉత్సవాన్ని ప్రారంభించారు. అక్కడ నుంచి స్వామివారిని ఊరేగింపుగా క్వారీ సెంటర్, కంబాలచెరువు, దేవీ చౌక్, కోటగుమ్మం, మెయిన్రోడ్, సాయికృష్ణా థియేటర్, భారత బొమ్మలు, జాంపేట, కంబాల చెరువు మీదుగా సింహాచల నగర్ ఆలయం వద్దకు చేర్చారు. బాజా భజంత్రీలు, కోలాటం, మంగళ వాయిద్యాలు, సన్నాయి మేళంతో స్వామి వారి ఊరేగింపు జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కిరణ్ ఆచార్యులు విశ్వక్సేన పూజ, పుణ్యాహ వచనం, రుత్విక్వరుణం, రక్షా సూత్రం, యాగశాలార్చన, అంకురారోపణలు, ధ్వజారోహణం (గరుడ ప్రసాదం) నిర్వహించారు.

## నిరుద్యోగులు, విద్యార్థులును నిర్భందించడం తగదు

### రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి) :ఉపాధి, ఉద్యోగ కల్పన కోసం గళమెత్తిన ఉద్యోగ పోరాట సమితి, విద్యార్థి సంఘాలను పోలీసు జులుంతో నిర్బంధాలకు గురి చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానంద రావు అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వానికి నిరుద్యోగులు గోడు పట్టదు...రెండున్నర ఏళ్ళుగా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలును దెబ్బతీసిందని,పారిశ్రామిక ప్రగతి లేక ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రగతి తప్ప రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టవు..జిల్లా కేంద్రం కాకినాడలో నిరుద్యోగులు, విద్యార్థులు గురువారం చేపట్టిన ఆందోళనను అడ్డు కోవడానికి ఎక్కడికక్కడ అరెస్టులు, గృహ నిర్భంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కొత్తపేట నియోజకవర్గంలో తెలుగు యువత, విద్యార్థి విభాగం నేతలును నిర్బందించడం దారుణం.ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ నిరశన తెలియజేసుకుంటు న్నామని బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, బండారు వెంకటసత్తిబాబు,జోగి మురళి, గుబ్బల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## భారతి హాస్పిటల్స్ విజయ పథంలో సాగాలి...

### శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట పట్టణంలోని అరండల్ పేట లో నూతనంగా నిర్మించిన భారతి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి... జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పల్నాడు జిల్లాగా ఏర్పడిన తర్వాత నరసరావుపేట అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు. మెడికల్ హబ్ గా ఉన్న నరసరావుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతి హాస్పిటల్ విజయ పథంలో సాగాలని ఆకాంక్షించారు. పేదవారికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నరసరావుపేట నుంచే కాకుండా చుట్టు పక్కల జిల్లాల వారికి కూడా వైద్య సేవల కోసం నరసరావుపేట వస్తారని.. పేదలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. సేవా కార్యక్రమాల్లో కూడా భారతి హాస్పిటల్స్ ముందు ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం భారతి హాస్పిటల్స్ వారు తయారు చేసిన యూనివర్సల్ హెల్త్ కార్డ్ ని గౌరవ శాసనసభ్యులు లాంచ్ చేసారు.కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉండవల్లి సుబ్బారావుకి నివాళులు అర్పించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



గుంటూరు. ప్రజాపాలన : తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు, శ్రీమతి డా. వుండవల్లి శ్రీదేవి తండ్రి.. ఉండవల్లి సుబ్బారావు నిన్న స్వర్గస్తులైనారు. నరసరావుపేట శాసనసభ్యులు శ్రీ డాక్టర్ గోపిరెడ్డి , వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు , శాసన మండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ గారు, లిడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్ .. తాడికొండ గ్రామంలో వారి స్వగృహానికి వెళ్లి సుబ్బారావు పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.. శాసనసభ్యురాలు శ్రీదేవి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 11, ఫిబ్రవరి 2022

## బీసీలు ఎదగకుండా దేశం బాగుపడుతుందా?

మొత్తం 39లక్షల 45వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్టులో జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు బిచ్చమేసినట్లు 1400కోట్లు మాత్రమే కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ ఆర్థికాభివృద్ధికి ఎలాంటి పథకాలను రూపొందించటం లేదు. రాయితీలు కల్పించడం లేదు. బడ్జెట్టులో కేటాయింపులు చేయడం లేదు. పూర్తిగా బీసీ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోంది. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వమే కాదు, గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా బీసీలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి రూ.1400 కోట్లు కేటాయిస్తే ప్రతి రాష్ట్రానికి రూ.40కోట్లు కూడా రావు. బీసీ సంక్షేమానికి ప్రతి రాష్ట్రం దాదాపు రూ.5 వేల నుంచి 20వేల కోట్ల వరకు బడ్జెట్టు కేటాయిస్తుంటే, కేంద్ర ప్రభుత్వం మాత్రం కేవలం రూ.40కోట్లు కేటాయించడం సిగ్గుచేటు. తరతరాలుగా అణచివేతకు గురైన బీసీ కులాల అభివృద్ధి కోసం బడ్జెట్టులో విద్య, శిక్షణ, ఉపాధి పథకాలకు నిధులు కేటాయించడం రాజ్యాంగపరమైన బాధ్యత. విద్య, ఉపాధి రంగాలలో పేద కులాలు బలపడితేనే దేశం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతుంది. రాజ్యాంగబద్ధంగా నియమించిన మండల్ కమిషన్ బీసీల సర్వతోముఖాభివృద్ధికి 40 సిఫారసులు చేయగా కేవలం మూడు సిఫారసులు మాత్రమే అమలు చేశారు. ఆర్థికపరమైన దాదాపు 14 సిఫారసుల్లో ఇంతవరకు ఒక్క సిఫారసు కూడా అమలు చేయలేదు. వీటిలో బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజుల మంజూరు, ప్రత్యేక హాస్టళ్లు, గురుకుల పాఠశాల ఏర్పాటు... వంటివి ఉన్నాయి.బీసీలకు 27శాతం రిజర్వేషన్ల కింద కేంద్ర విద్యాసంస్థలలో అడ్మిషన్లు పొందిన, ముఖ్యంగా ఐఐటి, ఐఐఎం, ఎన్?ఐటి వంటి సంస్థల్లో చదివే విద్యార్థుల ఫీజులు లక్షా 20 వేల నుంచి లక్షా 80 వేల రూపాయల వరకూ ఉంటాయి. రిజర్వేషన్ల కింద సీట్లు పొందిన బీసీ విద్యార్థులు ఇంత పెద్ద మొత్తంలో ఫీజులు కట్టలేక చదువు మానుకుంటున్నారు. ముఖ్యంగా బీసీలలో అత్యంత వెనుకబడిన కులాలైన చాకలి, మంగలి, వడ్డెర, మత్స్యకార, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి తదితర కులాల వారు ఇంత పెద్ద మొత్తంలో ఫీజులు కట్టలేక కోర్సులలో సీట్లు వచ్చినా చదువు కొనసాగించలేక పోతున్నారు. మొత్తం ఫీజులు కట్టి, స్కాలర్‌షిప్‌లు చెల్లిస్తే తప్ప ఈ విద్యార్థులకు చదువుకొనే స్తోమత ఉండదు. 2002వ సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయిని బీసీ సంఘాలు కలిసి బీసీ విద్యార్థుల కోసం ప్రి- మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రవేశపెట్టమని కోరగా, ఆయన అందుకు అంగీకరించి ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ దేశవ్యాప్తంగా పర్యటించి, పాఠశాల కాలేజీ స్థాయి కోర్సులు చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజులు మంజూరు చేయాలని, ప్రత్యేక హాస్టళ్ళను, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని, అందుకుగాను రూ.40వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కేంద్రానికి సిఫారసు చేసింది. కానీ ఈ సిఫారసులు ఇంత వరకు అమలు కాలేదు. ఎస్సీ, ఎస్టీ పథకాలకు కేంద్ర ప్రభుత్వం 80శాతం గ్రాంటు ఇస్తుంది. మిగతా 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కానీ బీసీ పథకాల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఏ గ్రాంటూ ఇవ్వడం లేదు, మరే ఇతర సహాయమూ చేయడం లేదు. అలాగే పారిశ్రామికీకరణ వల్ల కులవృత్తులు పోతున్నాయి. ఈ కులాలకు ప్రత్యామ్నాయ ఉపాధి పథకాలు కల్పించాలి. చిన్న పరిశ్రమల స్థాపన, స్వయం ఉపాధి పథకాలకు బడ్జెట్టులో నిధులు కేటాయించి చేయూత నివ్వాలి. కులవృత్తుల ఆధునీకరణకు బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి. బీసీలకు కులవృత్తుల స్థానంలో ప్రత్యామ్నాయ ఉపాధి క్రింద స్వయం ఉపాధి పథకాలకు లక్ష నుంచి 20లక్షల రూపాయల వరకు ఋణాలు ఇస్తే వీరు జీవనోపాధిని ఏర్పరుచుకుంటారు. కానీ వీరికి ఏమీ ఇవ్వకుండా బడా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల ఋణాలు ఇస్తున్నారు. ఆ ఋణాలు కట్టకపోతే మాఫీ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఋణం చెల్లించని బడా పారిశ్రామికవేత్తలపై కనికరించి రూ.7లక్షల కోట్ల బ్యాంకు ఋణాలను మాఫీ చేసింది. ఉదాహరణకు ఇది నాలుగేళ్ల తెలంగాణ బడ్జెట్టుతో సమానం. కానీ స్వయం ఉపాధి పథకాల కోసం బీసీలకు లక్షా-రెండు లక్షల రూపాయల సబ్సిడీ ఋణాలు అడిగితే ఇవ్వకుండా అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే జీఎస్టీ, ఆదాయ పన్ను, ఇతర పన్నుల రూపంగా కేంద్ర బడ్జెట్టులో 50శాతానికి పైగా బీసీల నుంచే వస్తుంది. కానీ ఆ బడ్జెట్టులో ఒక్క శాతం వాటాను కూడా బీసీలు పొందలేకపోతున్నారు. కష్టపడి దేశ సంపద సృష్టిస్తున్న బీసీలకు ఆ సంపదలో వాటా లభించడం లేదు. ఒక బలమైన సామాజిక వ్యవస్థ నిర్మాణం కావాలంటే పటిష్టమైన, సమగ్రమైన ఆర్థిక వ్యవస్థ ఉండాలి. కానీ భారతదేశంలో పటిష్టమైన వ్యవస్థ నిర్మాణానికి కులవివక్ష, పేదరికం అడ్డుపడుతున్నాయి. శ్రమ విభజనతో కులవృత్తులు ఏర్పడిన తర్వాత బీసీలు కొన్ని వేల ఏళ్ల పాటు కులవృత్తులు చేసుకుంటూ విద్యకు, విజ్ఞానానికి దూరంగా బతికారు. ప్రతిఫలం లేని, గిట్టుబాటుకాని కులవృత్తుల మూలంగా మెజారిటీ ప్రజలు ఆర్థికంగా చితికిపోయారు. దీనికితోడు యాంత్రీకరణ, కార్పొరేటీకరణ, పారిశ్రామికీకరణతో కులవృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ కులాలవారికి ఆకలిచావులే శరణ్యమయ్యాయి. దేశంలో సామాజిక, ఆర్థిక అంతరాలు పెరిగిపోయాయి. దీని మూలంగా జాతి ఐక్యత దెబ్బతిన్నది. సామాజిక రంగంలో, ఆర్థిక రంగంలో వివక్షలు, అసమానతలు తొలగాలంటే ఆర్థికంగా చితికిపోయిన ఈ కులవృత్తుల వారికి ప్రత్యామ్నాయ ఉపాధి దొరికేలా సబ్సిడీ ఋణాలు ఇవ్వాలి. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత.స్వాతంత్యం వచ్చి 74ఏళ్ళు గడిచినా బీసీ కులాల అభివృద్ధికి కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవటంలేదు. కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని పర్యవేక్షించటానికి ఇంతవరకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయ లేదు. బీసీ జనాభా లెక్కలు తీయడానికి అంగీకరించడం లేదు. అన్ని సామాజిక వర్గాలకు- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళల అభివృద్ధికి ప్రత్యేక శాఖలు ఉన్నాయి. కాని జనాభాలో 56 శాతం ఉన్న బీసీల అభివృద్ధికి శాఖ లేకపోవడం అన్యాయం కాదా?స్వయంగా ప్రధానమంత్రి బీసీ వర్గానికి చెందినవారు. ఆయన బొమ్మ చూపించి ఆ వర్గం చేత ఓట్లు వేయించుకొన్న బీజేపీ పార్టీ ఆ తర్వాత మాత్రం బీసీలకు మొండిచేయి చూపుతోంది. దేశంలోని 70కోట్ల మంది బీసీలు అభివృద్ధి చెందకుండా భారతదేశం ఎలా అభివృద్ధి చెందుతుంది? బీసీలపై ఎందుకీ వివక్ష? బీసీలు భరతమాత బిడ్డలు కారా? కేంద్ర ప్రభుత్వం తమ బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు వస్తాయి.

# స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యరావు జన్మదిన శుభ సందర్భంగా కవితా మాలిక..



**అమ్మ,నాన్నలే ఆదర్శం ....**

సలహాలు ఇచ్చే సహచరిణి
పూలే అంబేడ్కర్ ఆశయ సాధన బాటలో నడుస్తూ..
మనస్సులోని స్వచ్ఛత, మచ్చలేని జీవితం
మనసెరిగిన మహా మనీషి మా శివభాగ్యారావుగారు...

ఆదరించే వారు లేక అయోమయంలో అసంఘటితులు..
చేయూతనిచ్చే వారు లేక చెల్లా చెదురైన వారు..
నిరాశ నిస్పృహలతో నింగికేసి చూస్తూ నీరసించిన జనం..

బాదలెరిగిన ఆపద్బాంధవుడు లేక..
అలమటిస్తున్న అభాగ్యులెందరో..
అయిన వారి కోసం అంబేడ్కర్,పూలే ఆశయాలనెంచుకుని
వీరందరీ విముక్తి కోసం వీ.ఆర్.ఎస్ తీసుకుని..



చేతలుడిగిన వారి చెంత చేరి..
ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకుని..
అవసరాలకు తగ్గట్టు అన్నీ సమకూర్చి..
చదువు ఆగకూడదని పుస్తకాలు సమకూర్చి
స్నేహితులతో కలిసి స్నేహ సంస్థలు స్థాపించి
ప్రసార మాద్యమం లేకుంటే బహుజనుల బ్రతుకు బాట లేదని

అల్ప సంఖ్యాకుల ఆదిపత్యాన్నెదిరిస్తూ
బహుజన రాజ్యాధికారం కోసం బాటలు వేస్తూ
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితిని స్థాపించి
బహుజనులందరిని ఒక్క తాటిపైకి తెచ్చేదుకు
పగలనక రేయనక పట్టు వదలక పరిశ్రమిస్తూ
నీకు నీవే సాటి ఓ నిరుపేదల ఆశాజ్యోతి

బ్రతుకు దెరువులేని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నిచ్చే సూరీడా..
మీ ఆశయం,ఆలోచన, ఆచరణ, పోరాట స్పూర్తీ తరతరాలకు ఆదర్శం
అభాగ్యుల భాగ్యా రేఖా -మా శివభాగ్యారావు గారు.......

మా చైర్మన్ కటికల శివభాగ్యారావు గారికి
హృదయ పూర్వక జన్మ దిన శుభాకాంక్షలు

**సోమవంగు వెంకటేశ్వర్లు**
**గెస్ట్ కో-ఆర్డినేటర్**
**స్నేహ, మాస్టర్ కీ టీవి**

**బహుజన అభివృద్దే దేశాభివృద్దని నమ్మి...**

మీరు బహుజన లోకానికి ఇస్తున్న స్పూర్తి
అజరామరం అనన్యం అసామాన్యం

ముక్కుసూటి తనం ముందు చూపుతో
రాజ్యాధికార సాధన దిశగా
మీరు చేస్తున్న కృషి అసామాన్యం

పూలే అంబేడ్కర్ వంటి బహుజన
మహనీయులు చూపిన మార్గాన
పయనిస్తున్న చుక్కానికివే మా శుభాకాంక్షలు

రాజ్యాధికార దిశలో దేశ బహుజనాన్ని
నడిపిస్తూ మీరు చూపుతున్న మార్గం
సదా అనుసరణీయం

బహుజన స్పూర్తి ప్రధాతగా యావత్తు జీవితాన్ని
అంకితం చేసిన మీరు చూపిన దిశామార్గ నిర్దేశనంలో
రేపటి తరం బహుజనులుగా ఉద్యమించేందుకు
నేను సైతం అని కాకుండా మేము సైతంలా పయనిస్తాం.

**దుర్గా ప్రసాద్ బండారు**
**ఇన్ పుట్ ఎడిటర్**
**స్నేహ మాస్టర్ కి టీవీ ఛానల్**
**రచయిత,నటుడు,కవి, విశ్లేషకులు**

బహుజనుల ఓట్లుతో గద్దెనెక్కిన
అగ్రకుల పాలకులు
బడుగుబలహీన వర్గాల వారి
జీవితాలను మరింత పాతాళానికి
నెట్టేస్తున్నారని...
రాబోయే ఎన్నికల్లో బహుజనులు
రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో
దృఢ సంకల్పంతో కృషి చేస్తున్న....
పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్
కటికల శివభాగ్యారావు బహుజన్
గారికి జన్మదిన శుభాకాంక్షలు

**యేంపెల్లి మౌనిక**
**(సబ్ ఎడిటర్ )**
**స్నేహ, మాస్టర్ కీ టీవి**



**మనం ఎంచుకున్నమార్గం వెంట....**

జంకులేకుండా ముందుకు సాగిపోవాలి
అని చెప్పిన డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్
అడుగుజాడల్లోనే నా జీవితం సాగిపోవాలి

నిరుపేదల చదువుల కోసం నేనున్నా..
వారి కోసం ఉచితంగా పుస్తకాలు అందజేస్తున్నా...

డాక్టర్.బీ.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ఆరాటం
బహుజనుల రాజ్యధికారం కోసమే నా పోరాటం
అందుకే పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఏర్పాటు

డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ కలను నిజం చేయటమే నా లక్ష్యం
బీసీను సీఎం చేయటం కోసమే
రాజ్యాధికారమే లక్ష్యంగా నా అడుగులు

నిరంతరం వెలిగే సూర్యుణ్ణి చూసి
చీకటి భయపడుతుంది.
అలాగే బహుజన రాజ్యాధికారం కోసం
నిరంతరం శ్రమించేవారిని చూసి
ఓటమి భయపడుతుంది...

ప్రయత్నించి చూడు, ప్రయత్నిస్తూనే ఉండు
అని జీవితం అంటుంది...
అందుకే బహుజనుల రాజ్యాధికారం
కోసం నా జీవితంతరం కృషి చేస్తున్నే ఉంటా...

మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి
అందుకే దేవుడి మీద ఆధారపడవద్దు
మన రాజ్యాధికారం కోసం
నిరంతరం కృషి చేస్తున్నే ఉంటా...

డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం
తన ఉద్యోగం కూడా వదిలి.. బహుజనుల బిడ్డల
కోసం ఉచితంగా పుస్తకాలు అందిస్తూ....
బహుజనుల కోసం అనేక సంస్థలను ఏర్పాటుచేసి
రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న
డాక్టర్.కటికల శివభాగ్యారావు బహుజన గారికి
జన్మదిన శుభాకాంక్షలు..

**పురుషోత్తం**
**మాస్టర్ కీ టీవీ**
**డెస్క్ ఇంచార్జ్**

**స్నేహమనే విత్తునాటి** ...

నీరు పోసి
కంచె కట్టి
నిటారుగా నిలిపి
మహావృక్షంలా మలిచిన మహనీయులు మీరు

అంబెడ్కర్ బాటలో
అలుపెరుగని కృషి సలుపుతు
బహుజనులకు బాసటగా నిలిచిన
బహుజన పిపాసి మీరు

బహుజన రాజ్యాధికారం మన హక్కంటూ నినదించి
ప్రతి బహుజనుడును తట్టి లేపుతున్న
బహుజన బాటసారి మీరు

ఆటు పోటులెన్నైనా
ఎదురొడ్డి నిలిచి
చెరగని చిరునవ్వుతోనే పరిష్కరించిన చతురులు మీరు
నవ యవ్వన కృషీవలుడు మీరు
అందుకోండి అందుకోండి
మా స్వాగత మందారాలు..

**భాస్కర రావు గుంపర్తి**

# మూడు రాజధానుల ఊసొద్దు!

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ప్రజా రాజధాని అమరావతిని వివాదాస్పదం చేశారు. తెలుగు ప్రజలకు, రాజకీయ పార్టీలకు, మేధావుల ఊహకు కూడా అందనిరీతిలో ఆయన మూడు రాజధానుల సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారు. విభజన తరువాత రాజధానిని పోగొట్టుకున్న అవశేష ఏపీలో మొదటిసారి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాజధానిని అత్యంత అవసరమైనదిగా, విభజన గాయాల నుంచి తలెత్తుకొని జీవించే ఆశయంగా భావిస్తే, తొలిసారి అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం రాజధాని కనీస అవసరాన్ని, ఔన్నత్యాన్ని గుర్తించకపోగా హేళన చేసింది. మూడు రాజధానులనే కుతర్కాన్ని ముందుకు తెచ్చి ఒక పక్క మధ్యాంధ్ర వినాశనానికి, మరోపక్క ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో రాజకీయ విభజన ఎత్తులు వేసింది. ఒక ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని ఆ ప్రాంత అభివృద్ధిగా చూడటంలోనే ప్రభుత్వ దృష్టి లోపం ఉంది. రాష్ట్రాల అభివృద్ధిని ఇలా బేరీజు వేసుకుంటూ పోతే, పోతిరెడ్డిపాడు నిర్మాణం జరిగేది కాదు. విశాఖ ఉక్కు వచ్చేది కాదు. పోలవరం, కియా కంపెనీ, శ్రీసిటీ ఉండేవే కావు. వీటన్నింటికీ భిన్నంగా అమరావతిని ఒక్క ప్రాంతం బాగు కోసమే అన్నట్లుగా జగన్ ప్రభుత్వం ప్రచారం చేసింది. ప్రభుత్వాలు మారితే రాజధానులు మార్చుకోవచ్చు అన్న వాదన తెరపైకి తెచ్చింది. ఫలితంగా రాజధానికి భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ఆలోచనాపరులు ఉద్యమంలోకి పరుగులు తీశారు. రాజధాని ఉద్యమాన్ని పోలీసు పదఘట్టనలతో, కేసులతో అణచివేయగలమని భావించి ఆ ప్రయత్నాలను పెద్దఎత్తున చేపట్టారు. ఏదేమైనా దాదాపు 700 రోజుల ఉద్యమ నేపథ్యంలో రాజధాని రైతులు చేపట్టిన న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు మహా పాదయాత్ర శుభ సమయంలో ప్రభుత్వం ఆకస్మికంగా మూడు రాజధానులు బిల్లు, సీఆర్డీఏ రద్దు బిల్లును ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన చేసింది. ఏ అసెంబ్లీ సాక్షిగా మూడు రాజధానుల ప్రకటన చేశారో, అదే అసెంబ్లీ సాక్షిగా బిల్లులను వెనక్కి తీసుకున్నట్లు సీఎం ప్రకటించారు. అయితే మళ్లీ కొత్తగా మూడు రాజధానుల బిల్లును తీసుకువస్తామని చెప్పారు. దీంతో ఉద్యమ అలజడులు ఆగలేదు. మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విధానానికి, మూడు రాజధానులు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న విధానానికి పూర్తి వ్యత్యాసం ఉంది. ప్రధాని మోదీ అంతటివాడే వ్యవసాయ సాగు చట్టాలపై ఉద్యమించిన రైతులకు క్షమాపణలు చెప్పి, ఏకవాక్య తీర్మానంతో సాగు చట్టాలను రద్దు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అలా చేసి ఉన్నట్లయితే రాష్ట్ర ప్రజలు ఊపిరి పీల్చుకునేవారు. ప్రజాస్వామ్యంలో ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు వాటిని సమీక్షించుకుని వెనక్కి తీసుకోవడంలో తప్పులేదు. కానీ ముఖ్యమంత్రికి భేషజం అడ్డువచ్చిందో, దుర్యోధనుని 'మానధనం' గుర్తుకొచ్చిందో ఏమో కానీ, మళ్ళీ మూడు రాజధానులు మాట చెప్పారు. ఇది పూర్తిగా అసంబద్ధమైన వైఖరి. రెండేళ్ళుగా ఆంధ్రులకు రాజధాని లేకుండా చేసి ప్రభుత్వం చేతులు కాల్చుకోగా, ఇంకా అమరావతిని వివాదాస్పద అంశంగా చేయాలని భావిస్తే కాళ్ళు కూడా కాలక తప్పదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీపైనో, మరో వర్గం పైనో రాజకీయ కక్ష ఉంటే వాటిని రాజకీయ పద్ధతితో గెలవాలి తప్ప, రాజధానిని ఒక పార్టీకో, ఒక ప్రాంతానికో, కులానికో అంటగడితే ఫలితం ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మూడు రాజధానుల బిల్లు మళ్ళీ ముందుకు తెస్తానన్న మాటను వెనక్కి తీసుకునేలా ప్రకటన చేయాలి. రైతులు ఆందోళనల నేపథ్యంలో, రాష్ట్ర ప్రజల ఆకాంక్షల నేపథ్యంలో అమరావతిని రాజధానిగా కొనసాగిస్తామని విస్పష్ట ప్రకటన వచ్చే దాకా రాజధాని ఉద్యమం ఆగదు, ప్రభుత్వానికి తల నొప్పి తగ్గదు.

## విడుదల వాయుసుత కి నివాళులు అర్పించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



చిలకలూరిపేట. ప్రజాపాలన :చిలకలూరిపేట శాసనసభ్యురాలు, విడుదల రజని అత్తయ్య విడుదల వాయుసుత సంస్మరణ కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. విడదల వాయుసుత చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. ఎమ్మెల్యే రజని కి, వారి కుటుంబ సభ్యులకు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి(%=ఖ%), అన్నాబత్తుని శివకుమార్ , శాసన మండలి సభ్యులు మురుగుడు హనుమంత రావు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ భవనానికి 3.5 సెంట్లు స్థలానికి ధ్రువీకరణ పత్రాలను అందజేసిన ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) :రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో జగ్గిరెడ్డి కాలనీ నందు నిర్మించనున్న శ్రీ విజయ మారుతి ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ వర్కర్స్ అసోసియేషన్ భవనానికి అవసరమైన 3.5 సెంట్లు స్థలానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని అసోసియేషన్ సభ్యులకు ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ కష్టపడి పని చేసుకుని కుటుంబపోషణ చేసుకుంటున్న ఎలక్ట్రిషియన్స్ మరియు ప్లంబర్లకు అసోసియేషన్ బిల్డింగ్ నిర్మించుకోవడానికి స్థలం ఇవ్వడం ఆనందంగా ఉందని, బిల్డింగ్ నిర్మాణం నిమిత్తం 10 లక్షల రూపాయలు అతి త్వరలోనే మంజూరు చేయిస్తామని అన్నారు. స్థలాన్ని ఇవ్వడానికి చొరవచూపిన పంచాయతీ వారిని మరియు అధికారులను అభినందించారు. వెదిరేశ్వరం గ్రామంలో రజకులకు భవన నిర్మాణం నిమిత్తం 5 లక్షల రూపాయలు మంజూరు చేయిస్తామని, సచివాలయం మరియు రైతు భరోసా కేంద్ర భవనాలకు స్థలం ఇచ్చిన ముస్లిం సోదరుల ఖబరస్తాన్ కు ప్రహరీ గోడ నిర్మాణ పనులు కూడా అతి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

## శాసనసభ్యులు జోగి వినతితో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుస్తు మరమత్తులకు చర్యలు



పెడన,ప్రజాపాలన ప్రతినిధి : రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటి ఎద్దడి తలెత్తకుండా రక్షిత మంచి నీటి పథకాల మరమ్మత్తులు మరియు నిర్వహణ నిమిత్తం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రివర్యులతో చర్చించి పెడన నియోజకవర్గానికి 2 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించినారు. పెడన శాసనసభ్యులు జోగి రమేష్ వినతిని పరిగణలోకి తీసుకుని వెంటనే స్పందించిన ప్రభుత్వం , కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ గా వ్యవహరిస్తున్న జిల్లా ఖనిజాభివృద్ధి సంస్థకు నిధులు మంజూరుకై ఆదేశాలు జారిచేయగా ,తదనుగుణంగా ప్రభుత్వ అధికారులు సంస్థాగతంగా అన్ని అనుమతులు పొందిన పిమ్మట నియోజకవర్గంలోని మంచినీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు ప్రత్యేక పనులను అతిత్వరలో ప్రారంభించేలాగున కార్యాచరణ రూపొందించారు.

## వాసవి 99 స్టోర్ ప్రారంభం

**గుబ్బాతో కలిసి ప్రారంభించిన శాసనసభ్యులు అంబటి రాంబాబు**



సత్తెనపల్లి:ప్రజాపాలన :పట్టణంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన లివాసవి 99 స్టోర్‌లి ను శాసనసభ్యులు అంబటి రాంబాబు..., పర్యావరణ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం వృద్ధి చెంది ఉన్నత స్థితికి చేరుకోవాలని దుకాణ నిర్వాహకులు ఆకుతోట వినోద్ కుమార్ ను అభినందించి, ఆశీర్వదించారు. గుబ్బా చంద్రశేఖర్ మాట్లాడుతూ వినియోగదారులు సంతృప్తి చెందేలా వ్యాపార నిర్వహణ సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## వీఆర్ఏలకు 21 వెయ్యి జీతాలు ఇవ్వాలి



కారంపూడి... ఫిబ్రవరి10..ప్రజాపాలన... ప్రతినిధి :స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో వీఆర్ఏలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వీఆర్ఏల సంఘం పిలుపు మేరకు వీఆర్ఏలకు 21 వెయ్యి జీతాలు ఇవ్వాలని డి ఎ తో కలిపి జీతాలు ఇవ్వాలని ఇంతకుముందు డిఎ సంవత్సరానికి రెండుసార్లు ఇస్తారని ఇప్పుడు మూడు సంవత్సరాల గడిచిన ఒక్కసారి కూడా డి ఎ లు ఇవ్వలేదని ఇప్పటికైనా డి ఎ తో కలిపి 21 వెయ్యి జీతాలు ఇవ్వాలని చనిపోయిన వారికి పోస్టులు భర్తీ చేయాలని క్వాలిఫికేషన్ కలిగినవారికి అర్హత ఇవ్వాలని మరియు ప్రమోషన్స్ ఇవ్వాలని ప్రభుత్వం వారు మా కోర్కెలను అనుమతించి త్వరగా మా కోరికలు తీరుస్తారని వేడుకొంటున్నామని వారు అన్నారు ఈ రిలే నిరాహార దీక్షలో మండల వీఆర్ఏల సంఘం వీఆర్ఏలు పాల్గొన్నారు.

## 40 మంది గిరిజన యువకులకు లైట్ వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి:42 సి.ఆర్.పి.ఎఫ్ బెటాలియన్ కమాండెంట్ శ్రీ సతీష్ చంద్ర మరియు ఐ. టి. డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐఏఎస్, ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాలకు (మారేడుమిల్లి, వై రామవరం, మోతుగూడెం, డొంకరాయి, చింతూరు) చెందిన 40 మంది గిరిజన యువకులు ఫిబ్రవరి 10 తేదీ నుండి మార్చి 5 తేదీ వరకు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం 2021-22, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా గిరిజన యువకులకు లైట్ వెహికల్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. 42 సి.ఆర్.పి.ఎఫ్ బెటాలియన్ నందు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమమని. ఇంటీరియర్ ట్రైబల్ ఏరియా (మారేడుమిల్లి, వై రామవరం, మోతుగూడెం, డొంకరాయి, చింతూరు) నుండి 40 మంది గిరిజన యువకులు ప్రాపర్ స్క్రీనింగ్ పద్ధతిలో సెలెక్ట్ చేసి డ్రైవింగ్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దానికి ఎస్.బి మోటార్స్, ఎస్.బి.ఐ వారు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియజేశారు. శిక్షణ పొందిన యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ కూడా అందించడం జరుగుతుందని, అనంతరం వారు ప్రభుత్వ సబ్సిడీ పొంది నూతన వాహనాన్ని కొనుగోలు చేసి ఒక సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐ. టి. డి. ఎ. ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు 42 సి.ఆర్.పి.ఎఫ్ బెటాలియన్ కమాండెంట్ గా మంచి సహకారం అందించారని. ఈ మూడు వారాలు ట్రైనింగ్ అనంతరం ఈ 40 మంది యువకులు మంచి డ్రైవింగ్ నైపుణ్యాలు కలిగి ఉంటారని. పోలీస్ డిపార్ట్మెంట్, రాజమండ్రి అర్బన్ పోలీస్ తరపున అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రేక్షక పాత్ర వహిస్తున్న ముఖ్యమంత్రి: టిడిపి నాయకులు



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరియు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.దారు నాయక్, జిల్లా ఎస్టీ నాయకులు వి కోట నాయక్,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చూసి గిరిజనులు ఓట్లు వేశారని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా ఇంత వరకు గిరిజనులకు చేసింది ఏమి లేదని, తండాల్లో, గుడెలలో మంచి నీటి సమస్యలు ఉంటే పట్టించుకునే నాధుడే లేడన్నారు. గిరిజనుల నిరుద్యోగుల కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని వారి బాధలు అంతా ఇంతా కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక కిలోమీటర్ సిసిరోడ్డు కూడా వేసిన పాపాన పోలేదని, రాష్ట్ర డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి జిల్లాకు పరిమితమయ్యేరే గాని రాష్ట్రంలో జరుగుతున్న గిరిజన సమస్యలపై స్పందించడం లేదన్నారు బోగస్ మంత్రి ఉండటంవల్ల గిరిజనులకు శాపం అయిందన్నారు. అనంతపురం జిల్లా ముదిగుబ్బ మండలంలో అంజి నాయక్ ను వైసీపి పార్టీ నాయకుడు నారాయణ రెడ్డి మాట్లాడినా మాటలు సభ్య సమాజం సిగ్గు పడేలాగా ఉందన్నారు. దోర్నాల మండల పార్టీ నాయకుడు శ్రీనివాస రెడ్డి మాట్లాడిన భాష పై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలన్నారు. వైసిపి నాయకులు అరాచకాలు, దౌర్జన్యాలు, బూతులు తిడుతూ అహంభావంతో మాట్లాడుతుంటే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

## గోపిరెడ్డి ఛారిటీస్ తరపున వికలాంగుడికి బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట పట్టణంలోని 34వ వార్డ్ కి చెందిన నాగేశ్వర రావు అనే వికలాంగుడికి గోపిరెడ్డి ఛారిటీస్ తరపున బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ చేశారు. 1వ వార్డ్ ఇంఛార్జి రామిశెట్టి కొండా , షేక్ గౌస్ , 34వ వార్డ్ నాయకులు గౌస్ , సుభానీ బహుకరించిన ట్రై సైకిల్ ను గురువారం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా.. నాగేశ్వరరావు కి పంపిణీ చేశారు.కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి రమేష్ , 34వ వార్డ్ ఇంఛార్జి బాజి , 9వ వార్డ్ ఇంఛార్జి పాలపర్తి వెంకటేశ్వర్లు , మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ బాషా పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యం భారతి హస్పిటల్ లక్ష్యం:నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట. ప్రజాపాలన : సామాన్య,మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి కార్పోరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్ధేశ్యంతో భారతి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ పేరిట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.నరసరావుపేట పట్టణంలో స్థానిక అరండల్ పేటలో అత్యాధునిక వసతులతో నూతనంగా ఏర్పాటు చేసిన భారతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు,మరియు పట్టణ ప్రముఖులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొల్లి బ్రహ్మయ్య,డా.లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాల లు అభివృద్ధి మండల విద్యా శాఖదికారి మల్లికార్జున శర్మ



రాజుపాలెం ప్రజాపాలన : రాజుపాలెం మండలంలో ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి మండల విద్యా శాఖాధికారి మల్లికార్జున శర్మ కృషి మరువలేనిది అని గుంటూరు ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి మొహమ్మద్ ఖాసిం అన్నారు. పాఠశాలల పర్యవేక్షణ లో భాగంగా ఈరోజు రాజుపాలెం మండలం లోని గణపవరం , మొక్కపాడు గ్రామాలలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి సమయ పాలన పాటిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.ఆ తర్వాత రెడ్డిగూడెం గ్రామంలోని ఉర్దూ ప్రాధమికోన్నత పాఠశాలలో వార్షిక తనిఖీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన నాడు నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాల కు కేటాయించబడిన 18 లక్షల రూపాయల వ్యయంతో ఉర్దూ పాఠశాల యొక్క రూపు రేఖలు మారిపోయాయని , జిల్లా వ్యాప్తంగా ఉర్దూ పాఠశాలలకు మహర్దశ వచ్చిందని అన్నారు.ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం అమ్మ ఒడి 75 % హాజరు గురించి విద్యార్థుల తల్లితండ్రులలో విస్తృత అవగాహన కల్పించి అందరికి అమ్మ ఒడి వచ్చేలా కృషి చేయాలని సూచించారు . జగనన్న గోరు ముద్ద మధ్యాహ్న భోజనం మెనూ ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియ చేశారు. ఈ పథకం అమలు సక్రమంగా జరిగేలా చూడడం ఉపాధ్యాయులందరి బాధ్యత అని అన్నారు. భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగు దొడ్లు మరియు మంచి నీటి సౌకర్యాలను పరిశీలించారు.పాఠశాలల రికార్డులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగడానికి దోహదపడిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు . ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో గణతంత్ర దినోత్సవం రోజున గుంటూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యా శాఖాధికారి గా అవార్డు అందుకున్న మల్లికార్జున శర్మను ప్రత్యేకంగా అభినందించారు.విద్యా శాఖలో ఆయన సేవలు మరువలేనివని జిల్లా స్థాయిలో అన్ని కార్యక్రమాలలో రాజుపాలెం మండలం ను జిల్లాలో ప్రథమ స్థాయిలో ఉంచడానికి ఆయన నిరంతరం కృషి చేస్తూ ఉంటారని కొనియాడారు . ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మల్లికార్జున శర్మను ఉప తనిఖీ అధికారి ఖాసిం మరియు రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సాదుల్లా ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు .

## వీఆర్ఏల నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామఫిబ్రవరి10ప్రజాపాలనప్రతినిధి:పట్టణంలోఎమ్మార్వో కార్యాలయం ఎదుట గురువారం ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరసన దీక్షకు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యసంఘీ భావంతె లియజేశారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం వీ.ఆర్.ఏలకు కనీస వేతనంగా 21 వేల రూపాయలు వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారగత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో విఆర్ఎ ల జీతం 6,900 రూపాయల నుంచి 10,900 రూపా యలకు పెంచిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు తెదే పా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తుడిని కఠినంగా శిక్షించాలి: ఎమ్మెల్యేమొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఫిబ్రవరి 10 ప్రజా పాలన ప్రతినిధి ఇటీ వల కాలంలో కీసర గ్రామంలో హత్య గురికాబడినటు వంటి బాలిక మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే జగన్మో హన్ రావు సందర్శించారు.బాలిక కుటుంబానికి ప్ర భుత్వం తరఫున తక్షణ సహాయంగా రూ.50 వేలు అందజేశారు ఆ కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటాంనని భరోసా ఇచ్చారు.ఈ సంద ర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలిక హత్య గావించ బడిన ఘటన తీవ్రమైన బాధ కలిగించిందని , ప్రభు త్వం ఎన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ సొం త బంధువులు-కుటుంబసభ్యులే ఇటువంటి ఘాతు కాలకు పాల్పడడం అవమానకరమని ,చిన్నారులపై ఇటువంటి లైంగిక దాడులకు పాల్పడుతున్న వ్య క్తు లను ఏం చేసినా పాపం లేదని ఆవేదన వ్యక్తం చేశా రు , నేరస్తుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చే పడుతున్నారని - వాడికి కఠినమైన శిక్ష విధించాలని తెలిపారు , బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని , ప్రభుత్వం తరపున సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు ,బాలిక మృతదే హానికి పోస్టుమార్టం పూర్తి చేశాక కుటుంబ సభ్యులకు అప్పగించాడానికి ఏర్పాటు చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక డి.ఎస్.పి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## పిఎసిఎస్ గోడౌన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్మోహనరావు



కంచికచర్ల ఫిబ్రవరి 10 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని గండేపల్లి గ్రామంలో జిల్లా సహకార బ్యాంకు రుణ నిధులు రూ.22.75 లక్షల అంచనా విలువ తో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకా ర పరపతి సంఘం భవనాన్ని మరియు నూతన గో డౌన్ ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ,కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగే శ్వరరావు గురువారం ప్రారంభోత్సవం చేశారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగ న్ మోహన్ రెడ్డి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ,రైతులకు ఉపయోగపడే విధంగా గ్రా మాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం తో పాటు సొసైటీ భవనాలను -గోడౌన్ లను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని ,తద్వారా రైతు లకు అవసరమైన విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు ,పంట నిల్వ కేంద్రాలు - కొనుగోలు కేంద్రాలు ఆయా గ్రామాల్లోనే అందుబాటులో ఉంటాయన్నారు , రైతులకు పెద్ద ఎత్తున రుణాలను కూడా కేడిసిసి బ్యాంక్ పలు స్కీములు ద్వారా తక్కువ వడ్డీకే అంద జేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పం చ్ ,కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎంపీపీ ,పిఎసిఎస్ అధ్యక్షులు ,జెడ్పిటిసి ,పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి కథల పుస్తకాలు అందజేత



కారంపూడి.. ఫిబ్రవరి10.. ప్రజాపాలన... ప్రతినిధి :మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న బి. శివ బాలాజీ నాయక్ తన పుట్టినరోజు సందర్భంగా పాఠశాల గ్రంథాలయనికి కథల పుస్తకాలను పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణకి అందించారు. ఈ సందర్భంగా శివ బాలాజీ మాట్లాడుతూ ఇక నుంచి ఎవరైనా తమ పుట్టినరోజు సందర్భంగా తమకు చేతనైన పుస్తకాలను మన పాఠశాల గ్రంథాలయానికి అందించడం ద్వారా మన తర్వాత వచ్చే పిల్లలకు ఎంతో విజ్ఞానాన్ని అందించిన వారమవుతామని తోటి విద్యార్థులతో మాట్లాడారు. ప్రిన్సిపాల్ నారాయణ మాట్లాడుతూ ఇది గొప్ప ఆలోచన అని బాలాజీని అభినందించారు. అలాగే మన పాఠశాల పిల్లలకు ఈ నోటీసును అందిస్తామనీ వారు తెలిపారు. బాలాజీ నాయక్ ను పాఠశాల సిబ్బంది తో పాటు పిల్లలు కూడా అభినందించారు.

## క్లిష్టతరమైన న్యూరాలజి కేసుల పరిష్కారానికి మహాత్మాగాంధీ న్యూరో సెంటర్




నరసరావుపేట.ప్రజాపాలన : ఇటీవల కాలంలో ప్రజలకు వస్తున్న గుండె జబ్బులు నరములు వంటి క్లిష్టతరమైన చికిత్సల పరిష్కారానికి మహాత్మా గాంధీ న్యూరో సెంటర్ చిరునామాగా మారింది. మహాత్మాగాంధీ న్యూరో సెంటర్ రెండో వార్షికోత్సవం సందర్భంగా మహాత్మాగాంధీ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, న్యూరో సెంటర్ విభాగాధిపతి డాక్టర్ సురా ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల వారు మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా న్యూరాలజి విభాగాన్ని ఆదరించిన శ్రేయోభిలాషులకు వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో అనేక న్యూరోలాజికల్ ఎమర్జెన్సీ కేసులు మరియు అనేక రకాల న్యూరాలజీ రోగులకు విజయవంతంగా చికిత్సతోపాటు మెరుగైన సేవలు అందించామన్నారు. ఇప్పటివరకు తాము 100 కంటే ఎక్కువ కేసులను త్రాంబోలైజ్ చేయడంతో పాటు మరియు ఇటీవల విండో పీరియడ్‌లో తమ క్యాథ్‌లాబ్‌లో థ్రోంబెక్టమీ చేశామని తెలియజేయడానికి సంతోషిస్తున్నామని తెలిపారు. "టైం ఈజ్ బ్రెయిన్" అనే బాగా తెలిసిన పదంగా మనం తీవ్రమైన స్ట్రోక్ కేసులలో విలువైన విండో వ్యవధిని ఆదా చేయవచ్చని తెలిపారు. తమ వైద్యశాల నందు వివిధ విభాగాల నందు నిష్ణాతులైన వైద్యుల బృందం (కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, కార్డియో థొరాసిక్ సర్జన్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ మరియు పల్మోనాలజిస్ట్) ఉండటం ప్రజలకు ప్రధాన ప్రయోజనంగా ఉండటమే కాకుండా రోజంతా అందుబాటులో ఉంటారని ఆన్నారు. అంతే కాకుండా తమ హాస్పిటల్ ఆ అవరణలోనే %జు% స్కాన్ సదుపాయం అందుబాటులో ఉండటం వల్ల విలువైన సమయాన్ని ఆదా అవుతుందన్నారు. ప్రముఖన్యూరోసర్జన్ డాక్టర్ టి. శ్రీకాంత్ సహాయంతో తమ అనేక తీవ్రమైన న్యూరోసర్జరీ కేసులలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. మహాత్మాగాంధీ న్యూరో సెంటర్ 2వ వార్షికోత్సవం సందర్భంగా, ఫిబ్రవరి 12 %డ% 13 తేదీల్లో ఉచిత న్యూరాలజీ కన్సల్టేషన్‌ను అందిస్తున్నామని చెప్పారు. పల్నాడు ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## చుండి రంగనాయకుల కళాశాలను ప్రేవేట్ పరం చేయ్యొద్దు: ఎస్ ఎఫ్ ఐ నాయకులు




చిలకలూరిపేట:(ప్రజా పాలన)నాదెండ్ల మండల పరిధిలో ని గణపవరం.గ్రామంలో దశాబ్దాలుగా ఉన్న ఎయిడెడ్ కళాశాలగా ఉండి లక్షల మందికి విద్యాదానం చేసిన కళా శాల.ప్రస్తుతానికి ప్రవేటు కళాశాలగా స్థానిక మండలపరిధిలో గల చుండి రంగనాయకులు కళాశాలను 01. 08.68 వ సం వత్సరంలో ప్రారంభించారని. ఇది ఒక మనిషి పేరు కాదు వేలాది మంది విద్యార్థుల కలయిక అని, విద్యార్థుల భవిష్యత్తుకు మంచి మార్గాన్ని నిర్మించినటు వంటి ఒక విద్యా సంస్థ పేరని ఎస్.ఎఫ్. ఐ రాష్ట్ర కమిటీ సబ్యు రాలు నభిత గురువారం అన్నారు. చుండి రంగనాయుకులు కళాశాలను ఏయిడెడ్ కళాశాలగా నే కొనసాగాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యం లో నేటికి 4వ రోజుకి చేరిన నిరాహార ధీక్షలో భాగంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ ఆనాడు అతి తక్కువ ఫీజు లకే ఉన్నతమైన విద్యను పేద విద్యార్థిని, విద్యార్థులకు అందించాలని సదుద్దేశ ముతో, మంచి లక్ష్యంతో ఆనాడు ఈ కాలేజీలోఏర్పాటు చేయడం జరిగిందని నాయకురాలు నభిత అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు దాదాపు 54 సంవ త్సరాల కాలం నుండి వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తూ ఉన్నత శిఖరాలకు విద్యార్థిని,విధ్యార్థులుగా తీసుకోచ్చినట్లు వంటి ఈ విధ్యా సంస్థ ఈరోజు ఎయిడెడ్ కొనసాగించ డానికి కాలేజీ యాజమాన్యం ఆసక్తి చూపడం లేదన్నారు. దీని వల్ల ఆనాడు ఆ మహనీయుడు చుండి రంగనాయకులు ఏదైతే ఒక గొప్పలక్ష్యంతో ప్రారంబించారో దాన్ని గౌరవించి ఈ రోజు మనం ఈ కాలేజీని ఎయిడెడ్ కొనసాగించడం చాలా అవసరం అంత అయినా ఉంద న్నారు. అలాగే విద్యార్థి,విధ్యార్థుల భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకొని కాలేజీ యాజమాన్యము నిర్ణయాన్ని తీసు కోవాలని విద్యార్థులు అందరూ కోరుకుం టున్నారంటుంన్నారు. అదే విధంగా గత నాలుగు రోజులుగా విద్యార్థులందరూ కాలేజ్ బయట నిరసనలు తెలియ చేస్తున్నారని ఇప్పటికైనా యజమాన్యము పేద విద్యార్థులు అందరికీ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిం చాలన్న లక్ష్యాన్ని కొనసాగించి కాలేజీని ఎయిడెడ్ కాలేజీ గానే కొనసాగించాలని ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా కాలేజి గేట్లు మూసి నంత మాత్రాన ఈ ఉద్య మం ఆగదన్నారు. కళాశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయిలు బైటకు వచ్చి ఎయిడెడ్ ఉంచితే మా వద్ద ప్రస్తుతానికి జీతాలు చెల్లించటానికి డబ్బులు లేవని ఆయన యాజమాన్యంతో మాట్లాడి చెప్తామన్నారని అన్నారు. ఎన్ని సార్లు అని అదే సమాధానం కాలేజి యాజమాన్యం నుంచి రావటంతో శు క్రవారం కూడా పోరాడుతమని విద్యార్థులు,నాయకులు కూడా అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ పల్నాడు జిల్లా కమిటీ ఉ పాధ్యక్షులు కొమ్ము బాబు విద్యార్థి జాయింట్ ఏక్షన్ కమిటీ చిలక లూరిపేట అధ్యక్షులు సిద్దు,అబుసలెహా ,రాజేష్,గణపతి,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తిన పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ డి.సు జాత కు వినతి పత్రాన్ని అందించారు.

## మహిళలకు ఆదర్శం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందిన భాను శిరీష




కారంపూడి... ఫిబ్రవరి10..ప్రజాపాలన...ప్రతినిధి : స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరం లో గుంటూరు జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు భవరిశెట్టి రామారావు మాట్లాడుతూ భాను శిరీష చేస్తున్న సమాజ సేవలు మరియు ఆధ్యాత్మిక సేవలు ఎంతో ప్రశంసనీయం అనీ కరోనా సమయంలో ఉచితంగా వ్యాక్సినేషన్, కరోనా సోకిన కుటుంబాలకి నిత్యావసర వస్తువులు పంపిణీ,ఎంతో మందికి బ్లడ్ ,ఆక్సిజన్, మెడికల్ సంబంధించిన అవసరాలను ప్రజలకు తీర్చారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకి స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఇంటర్మీడియట్ అండ్ డిగ్రీ బ్లైండ్ విద్యార్థులకు పరీక్షలు రాయడం. సేఫ్ టచ్ అండ్ అన్సేఫ్ టచ్ మీద జూమ్ లో ఎక్కువ మందికి అవగాహన కల్పించడం, ఇంకా ఆధ్యాత్మిక, మెడిటేషన్ లాంటి సర్వీసులనెన్నో అందించారు. మహిళ లందరికీ ఆదర్శంగ నిలిస్తూ ఇంతింతై వటుడింతై అన్నట్టుగా భానుశిరీష శేషు కుమార్ సేవా దృక్పథం తో మరింతగా ముందుకెళ్లాలి అని వారి సేవలు గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ బింగి నరేందర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకున్నారు గృహిణిగా, మాతృమూర్తిగా, అందరికీ మంచి స్నేహితురాలిగా వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తూ తోటి వారికి చిన్న చిన్న చేయూత అందిస్తూ,ఉ పాధి అవకాశలు చూపిస్తున్నారు. పల్నాడు ప్రాంత వాసి అయిన పిడుగురాళ్ల పట్టణానికి చెందిన భాను శిరీష కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం కలగటం చాలా సంతోషం దాయకమైన విషయం సమాజ సేవలో పాల్గొంటూ మరిన్ని రికార్డులు రావాలని కోరుతూ బవిరి శెట్టి రామారావు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు మండల వాసవి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల కు ఉపకరణాలు గుర్తింపు కార్యక్రమంలో సామినేని వెంకటకృష్ణప్రసాద్



జగ్గయ్యపేట ఫిబ్రవరి 10 ప్రజాపాలన ప్రతినిధి: పట్ట ణంలోని టౌన్ హాల్ నందు జగ్గయ్యపేట నియోజక వర్గ పరిధిలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు విభిన్న ప్ర తిభావంతులకు ఉపకరణాల గుర్తింపు మరియు ఎం పిక శిబిరం కార్యక్రమంలో సామినేని వెంకట కృష్ణప్ర సాద్ మరియు మున్సిపల్ చెర్మెన్ రంగాపురం రాఘ వేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్ర మంలోవారికి టోకెన్స్ ను అందజేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విభిన్న ప్ర తి భావంతులకు అండగా ఉంటుందని సమాజంలో మ నందరం కూడా విభిన్న ప్రతిభావంతులకు మనవం తు చేయూత గా ఉండి వారిని గౌరవించాలని ఈ రోజు ఈ శిబిరంలో ఇక్కడికి వచ్చిన విభిన్న ప్రతిభా వంతుల లోపాలను గుర్తించి తదనంతరం వారికి సం బంధించిన సర్టిఫికెట్ ఆధారంగా ఉపకరణాలు ఏప్రి ల్,మే నెలల్లో వారికి ఉచితంగా అందజేస్తారు. అని ఇంకా నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన వారు ఉంటే ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని అని తెలియజేసారుఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు తుమ్మ ల ప్రభాకర్, హాఫీజున్నిసా ఫిరోజు ఖాన్, కౌన్సిలర్ త న్నీరు నాగేంద్రం, ఆర్యవైశ్య ప్రముఖులు చారుగుండ్ల కొండ, సామాజికవేత్త కర్లపాటి శ్రీనివాస్, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రామ్ కుమార్,తదితరులు పాల్గొ న్నారు.

## ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చర్యలు: ఎమ్మెల్యే మల్లాది విష్ణు




సత్యనారాయణపురం, ప్రజాపాలన ప్రతినిధి : ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు తెలిపారు. సత్యనారాయణపురం ఆదిశేషయ్య వీధిలో సర్కిల్-2 కార్యాలయం నుండి వ్యాకరణం వారి వీధి గుండా ఎన్.ఆర్.పి.రోడ్డు వరకు రూ. 13.27 లక్షల విలువైన డ్రెయిన్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తితో కలిసి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చొరవ చూపాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అనంతరం అధికారులతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ(యు.జి.డి.) సంపు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. మార్చి 15 కల్లా పనులు పూర్తి అవుతాయని అధికారులు వెల్లడించినట్లు మల్లాది విష్ణు తెలిపారు. దీని ద్వారా డివిజన్లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్పొరేటర్లు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. వాటన్నింటి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విజయవాడ నగరంలోనే అత్యధికంగా 1,860 మంది విద్యార్థులు చదువుతున్న ఏకైక పాఠశాల ఎ కె టి పిమ్ పాఠశాల అని మల్లాది విష్ణు అన్నారు. అటువంటి పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు.. రూ. 42 లక్షలతో 6 అదనపు గదులను నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. పనులు పూర్తి చేసేందుకు మరో రూ. 6.5 లక్షలు అవసరమవుతుందని అంచనా వేసినట్లు తెలియజేశారు. దీనిని నగర కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి.. పనులు పూర్తిచేసే దిశగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు దోనేపూడి శ్రీనివాస్, చామర్తి మూర్తి, సుబ్బారెడ్డి, కె.చంద్రశేఖర్, శ్రీనివాస్, కోలవెన్ను రమణ, నాడార్స్ శ్రీను, కొల్లూరు రామకృష్ణ, డీఈ గురునాథం, ఏఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12న విజ్ఞాన్స్‌లో "ఆజాదీ అప్లికేషన్" సోషల్ మీడియా లాంచ్




పొన్నూరు ఫిబ్రవరి10( ప్రజా పాలన ప్రతినిధి) :గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆజాదీ క అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ నెల 12న ఇండియాలో డెవలప్ చేసిన బిగ్గెస్ట్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ "ఆజాదీ అప్లికేషన్"ను లాంచ్ చేస్తున్నామని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "ఆజాదీ అప్లికేషన్"కు సంబంధించిన పోస్టర్, బ్రౌచర్స్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పలువురు కేంద్ర మంత్రులైన రూరల్ డెవలప్‌మెంట్ అండ్ స్టీల్ ఆఫ్ ఇండియా మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫగ్గన్ సింగ్ కులస్తే, రైల్వేస్ అండ్ టెక్స్‌టైల్ యూనియన్ మినిస్టర్ దర్శన జర్దోష్, సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ రామ్‌దాస్ బందు అత్వాలే, కమ్యూనికేషన్స్ ఆఫ్ ఇండియా మినిస్టర్ ఆఫ్ స్టేట్ దేవుసిన్ జెసింగ్‌భాయ్ చౌహాన్‌లు హాజరుకానున్నారని వెల్లడించారు. ఇదే కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, ముంబాయిలోని వాక్‌హార్డ్ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ హుజాయిఫా ఖోరకివాలా, హైదరాబాద్‌లోని అక్రితి గ్రూప్ చైర్మన్ డాక్టర్ కుల్దీప్ రైజాడ, రిటైర్డ్ వింగ్ కమాండర్ సత్యం కుశవాహలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. "ఆజాదీ అప్లికేషన్" సోషల్ మీడియా లాంచ్‌లో భాగంగా 1000 మంది విద్యార్థులు 500 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం " సే నో టు ప్లాస్టిక్ " అనే అంశాన్ని ప్రమోట్ చేస్తూ 500 మంది విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత ఇండియాలో డెవలప్ చేసిన బిగ్గెస్ట్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ "ఆజాదీ అప్లికేషన్"ను లాంచ్ చేస్తున్నామని తెలియజేసారు. అనంతరం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన జనరల్ బిపిన్ రావత్‌కు ఘన నివాళి అర్పించడంతో పాటు కోవిడ్ సమయంలో సేవలందించిన వారియర్స్‌ను సన్మానించడం జరుగుతుందన్నారు.

## త్వరలో స్వచ్ఛ సర్వేక్షన్ 2022 అవార్డులు: కమిషనర్ ఎన్.రాధ



పొన్నూరు ఫిబ్రవరి10( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పురపాలక సంఘం నందు స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో భాగంగా అవార్డ్స్ ఇవ్వనున్నామని కమిషనర్ డా. ఎన్. రాధ తెలిపారు. పొన్నూరు పురపాలక సంఘం నందు స్వచ్ఛతను పాటిస్తూ ఆదర్శంగా నిలిచిన పాఠశాలు, వైద్యశాలలు, హొటల్స్, మార్కెట్ పరిసరాలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, పట్టణంలో వివిధ వార్డు లను ఎంపిక చేసి త్వరలో స్వచ్ఛ సర్వేక్షన్ 2022 అవార్డులు ప్రధానం చేస్తామని అన్నారు. పొన్నూరు పట్టణాన్ని స్వచ్ఛ పొన్నూరు గా మార్చేందుకు ప్రజలతో పాటు వివిధ వ్యాపార సంస్థలు సహకరించాలని ఆమె కోరారు.

## రెవెన్యూ మరియు గ్రామ సేవకుల రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు




కొత్తపేట, ( ప్రజాపాలన ప్రతినిధి) :తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు రెవిన్యూ సిబ్బంది మరియు గ్రామ సేవకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు భారతీయ జనతా పార్టీ మద్దతు తెలిపింది ఈ కార్యక్రమంలో సీనియర్ భారతీయ జనతాపార్టీ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు నల్ల శ్రీరామ్ ప్రసాద్ ,ఇళ్ల సత్యనారాయణ భమిడిపాటి లక్ష్మీనారాయణ, కోటిపల్లి సుబ్రహ్మణ్యం, దావీదు పాల్గొని రెవిన్యూ సిబ్బంది ఇది గ్రామ సేవకుల యొక్క న్యాయపరమైన కోర్కెలను ప్రభుత్వం తక్షణమే అంగీకరించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.

## అక్రమ అరెస్టులు దారుణం:చిలువూరి సతీష్ రాజు



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) : నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తుంటే అడ్డుకుని అక్రమంగా అరెస్ట చేయడం దారుణమని అమలాపురం పార్లమెంటరీ తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. రావులపాలెంలోని తెదేపా కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి తెలిపే విధంగా నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే పోలీసులను ఉపయోగించి అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. కాకినాడలోని కలెక్టరేట్ వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతుంటే తమను, నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారన్నారు. ఎన్నికల ముందు గొప్పలు చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తరువాత మోసం చేయడాన్ని ప్రజలు చూస్తున్నారని త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తుంటే వారిని న్యాయం చేయాల్సింది పోయి అన్యాయం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## నిరుద్యోగులకు జగన్ క్షమాపణ చెప్పాలి



నరసాపురం, ఫిబ్రవరి 10 (ప్రజా పాలన ప్రతినిధి) : వివిధ శాఖ ల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగా లను భర్తీ చేయాలని కోరుతూ తెలు గుదేశం పార్టీ పిలుపుమేరకు గురు వారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరుద్యోగులు ధర్నా నిర్వహిం చారు. తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు నేతృత్వంలో నరసాపురం పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బురిడి రవిబాబు, నరసాపురం, పాలకొల్లు, భీమవరం నియోజకవర్గాల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తాడివాడ రమేష్, కొండేటి నరేష్, కవురు శివకృష్ణల ఆధ్వర్యంలో నిరుద్యోగులు ప్రదర్శనగా వెళ్లి సబ్ కలెక్టర్ కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చి మూడేళ్ళు అవుతున్నా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం దారుణమనిజగన్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పినందుకే రాష్ట్రంలో నిరుద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాల యాల వద్ద నిరసనకు సిద్ధమయ్యారని అన్నారు. నరసాపురం పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బురిడి రవిబాబు, టీఎన్ఎస్ఎఫ్ నరసాపురం నియోజకవర్గ అధ్యక్షుడు తాడివాడ రమేష్ లు మాట్లాడుతూ ఓట్ల కోసం రాష్ట్రంలో యువతకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసంచేసిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దాదాపు రెండు లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానని నిరుద్యోగులను నమ్మించిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి ఏటా జనవరి నెలలో ఇస్తానన్న జాబ్ కేలండర్ ఇవ్వనందుకే నిరుద్యోగులు ఆందోళన బాట పట్టారన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసిన నిరుద్యోగులు జగన్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఉద్యోగాంధ్రప్రదేశ్ గా చేస్తానని యువతకు ఆశలు కల్పించి అవసరం తీరాక ఆత్మహత్యల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని జాబ్ క్యాలెండర్ పేరుతో జాదూ క్యాలెండర్ ను విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశారని వారు అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉ న్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలకు సంబంధించిన భర్తీ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించకపోతే నిరుద్యోగుల సత్తా చూపిస్తామన్నారు. అర్హతకు తగిన ఉద్యోగం ఇవ్వాల్సిందిపోయి యువతను వెట్టిచాకిరిలోకి దింపారన్నారు. మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4, జూనియర్ మరియు డిగ్రీ లెక్చరర్స్, లైబ్రేరియన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితర నోటిఫికేషన్స్ తక్షణమే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ నేతలు నక్కా ఆనంద్, బర్రె మురళి, కొలచన పద్మ, నరసాపురం ఉండి, పాలకొల్లు, భీమవరం, నియోజకవర్గాల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పెద్ద ఎత్తున నిరుద్యోగులు పాల్గొన్నారు.

## హిజాబ్ కు మద్దతుగా శాంతియుత నిరసన ర్యాలీ




పొన్నూరు ఫిబ్రవరి10( ప్రజా పాలన ప్రతినిధి) :ముస్లిం మహిళల వస్త్రధారణ విషయంలో బిజెపి మద్దతుదారులు కర్ణాటకలో ముస్లిం విద్యార్థిపై దాడులు చేసే విధంగా అల్లర్లు సృష్టించటం పై పొన్నూరు నిడుబ్రోలు ముస్లిం యూత్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. హిజాబ్ కు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలో పొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్ నుంచి పట్టణ పురవీధుల్లో శాంతి యుత ర్యాలీ ప్రదర్శన చేశారు. ముస్లిం మహిళల మనోభావాలు దెబ్బతినే విధంగా బిజెపి ప్రభుత్వం మతాల మధ్య చిచ్చు పెడుతూ అల్లర్లు సృష్టించే విధంగా పావులు కదుపుతున్న అని వారు అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా స్వాతంత్రాన్ని బిజెపి ప్రభుత్వం కాల రాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా బిజెపి ప్రభుత్వం దాడులకు పూనుకోవటం వారు ఖండించారు.

# ఘనంగా స్నేహసంస్థల చైర్మన్ కటికల శివభాగ్యారావు జన్మదిన వేడుకలు...



స్నేహ టీవీ మరియు మాస్టర్ కీ టీవీ ఛైర్మన్ డాక్టర్ కె శివ భాగ్యారావు గారికి జన్మదిన సందర్భంగా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రాం ప్రసాద్. చిత్రంలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ ఓ నాగేశ్వరరావు, స్నేహ క్లబ్ తెలంగాణ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాచమల్ల శ్యామ్ సుందర్, లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు ఇనుగాల భీమారావు, పార్స్ తెలంగాణ ప్రెసిడెంట్ కోలా జనార్దన్, పార్స్ తెలంగాణ కోఆర్డినేటర్ ఆరేవల్లి రాజేందర్, అంబేడ్కర్ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ జె బి రాజు, స్నేహ డైరెక్టర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, స్నేహ మాక్స్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ, తెలంగాణ జేఏసీ వైస్ ఛైర్మన్ వశపాక నర్సింహ తదితరులున్నారు.







(మొదటి పేజీ తరువాయి)

సభ్యులకు, స్నేహ సంస్థల కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనతో పాటు పుట్టినరోజు జరుపుకుంటున్న మ్యాక్స్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ ఛానల్ డైరెక్టర్, నేషనల్ ఎస్ సి,ఎస్ టి ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితిని త్వరలో రాజకీయ వేదికగా వచ్చే ఎన్నికలలో ప్రజల ముందుంచి బహుజనులను నాయకులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మాస్టర్ కి టీవీ ఛానల్ మానేజింగ్ డైరెక్టర్ జె బి రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన అభివృద్ధి కోసం అహర్నిశలు పరిశ్రమిస్తున్న డాక్టర్ శివ భాగ్య రావు అభినందనీయుడనీ కొనియాడారు.పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు కోలా జనార్దన్ మాట్లాడుతూ నిరంతరం శ్రమిస్తున్న డాక్టర్ కటికల శివ భాగ్య రావు కలలు సాకారం దిశగా రాజ్యాధికారం సాధించటంలో తన వంతు కృషి చేస్తానని తనకు ఈ అవకాశం ఇచ్చిన శివ భాగ్యారావు కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన లక్ష్యసాధనలో వెన్నంటి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి కటికల స్వర్ణలత, స్నేహ గ్రూప్ ఎండీ కటికల క్రాంతికుమార్ దంపతులు ప్రముఖ దంత వైద్యులు, డాక్టర్ రావుస్ హెల్త్ కేర్ డైరెక్టర్ డా. ఓ నాగేశ్వరరావు, స్నేహ క్లబ్ తెలంగాణ రాష్ట్రప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాచమల్ల శ్యామ్ సుందర్, లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు ఇనుగాల భీమారావు, ఎన్. కోటేశ, రామకృష్ణ, స్నేహ టీవీ ఛానల్ మాస్టర్ కి టీవీ ఛానల్ మరియు ప్రజాపాలన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ధూళిపాళ్ల దొంగ దీక్ష పై వైసీపీ నేతలు ఆగ్రహం



పొన్నూరు ఫిబ్రవరి10( ప్రజాపాలన ప్రతినిధి) :అక్రమ మైనింగ్ జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర దొంగ దీక్ష చేయటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేబ్రోలు మండలం శుద్ధపల్లి గ్రామంలో వైసిపి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ధూళిపాళ చరిత్ర ఏమిటో పొన్నూరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు తెలుసని ఎద్దేవా చేశారు.అక్రమ మైనింగ్ అంటే ముందుగా గుర్తొచ్చే పేరు ధూళిపాళ్ల నరేంద్రదే నని వారు అన్నారు.గతంలో అక్రమ మైనింగ్ కు అడ్డుపడ్డ గ్రామస్తులను కేసులలో ఇరికించిన చరిత్ర ధూళిపాళ్ల ది కాదా అని వారు ఆరోపించారు. సంఘం డైరీ కేసులో జైలుకెళ్లొచ్చినా అవినీతిపరుడు ధూళిపాళ్ల కాదా అని ప్రశ్నించారు. సమావేశంలో ధూళిపాళ్ల పై వైసీపీ నాయకులు నిప్పులు చెరిగారు. ధూళిపాళ్ల ఖబర్దార్ అని హెచ్చరించారు.

## పల్నాడు జిల్లా సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేటను పల్నాడు జిల్లా కేంద్రంగా ప్రకటించిన మన ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుతూ గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మెమోరియల్, శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో... పల్నాడు సంబరాలలో భాగంగా ఒంగోలు జాతి వృషభరాజాల బండలాగుడు బల ప్రదర్శన పోటీలను ఈ నెల 16 నుంచి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను ఇవాళ సాయంత్రం నరసరావుపేట పట్టణంలోని 60 అడుగుల రోడ్డులోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు.

## హిందూపురం మున్సిపల్ కౌన్సిలర్ ఇంట్లో సీబీఐ తనిఖీలు

అనంతపురం: జిల్లాలోని హిందూపురం మున్సిపల్ కౌన్సిలర్ మారుతిరెడ్డి ఇంట్లో సీబీఐ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మారుతిరెడ్డిని అదుపులోకి తీసుకుని సీబీఐ గోప్యంగా విచారిస్తున్నది. జడ్జీలనుద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనలో సీబీఐ విచారణ కొనసాగుతున్నది.

## మేడూరి శేషగిరిరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట:(ప్రజా పాలన)తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మేడూరి శేషగిరిరావు గురువారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మృతి చెందిన శేషగిరిరావు భౌతికకాయాన్ని ఆర్టీసీ కాలనీ నందు వారి స్వగృహం నందు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించడం జరిగింది. శేషగిరిరావు భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శేషగిరిరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, పార్టీలో ఎంతోకాలం నుండి పనిచేస్తూ, ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పోరాడుతూ, ఆకస్మికంగా మరణించడం తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. మేడూరి శేషగిరిరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. శేషగిరిరావు మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో మానం వెంకటేశ్వర్లు, నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జమాల్ బాష, ఇనగంటి జగదీష్ బాబు, నాతాని ఉమామహేశ్వర రావు, భీమవరపు సుబ్బారావు, పఠాన్ సమద్ ఖాన్, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయాలి:సీఐటీయూ



నందిగామ ఫిబ్రవరి 10 ప్రజాపాలన ప్రతినిధి:అంగ న్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 21న చలో విజయవాడకి పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో భాగంగాసిఐటియు పశ్చిమ కృష్ణ జిల్లా నా యకురాలు కమల మాట్లాడుతూఅంగన్వా డీలకు క నీస వేతనం 26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫి ట్స్ఐదు లక్షల గ్రాట్యూటీ, రిటైర్ అయిన వారికి సగం జీతంపెన్షన్ గా ఇవ్వాలని.రాష్ట్ర ప్ర భుత్వాన్ని డిమాం డ్ చేశారు. ఏపీ అంగన్వా డీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు ) నందిగామ ప్రా జెక్టు ఆ ధ్వర్యంలో ఐసిడిఎస్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వ హిం చడం జరిగింది. ఈ ధర్నాలో పాల్గొని మాట్లాడు తూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చాము. అనే పేరుతో తిరోగమన పిఆ ర్సి ఇచ్చిందని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మే ము అధికారంలోకి రాగానే వాని రెగ్యులర్ గా చేసి క నీస వేతనాలు అమలు చేస్తామని, ఈ రాష్ట్ర ము ఖ్య మంత్రివర్యులు పాదయాత్ర సందర్భంగా కార్మికు లకు ఉద్యోగులకు హామీ ఇచ్చారు. కానీ మూడు సం వ త్సరాలు కావస్తున్నా హామీని అమలు చేయని పరి స్థితి ఉన్నదని, మాట తప్పం మడమ తిప్పం అని హా మీ ఇచ్చి పిఆర్సి సందర్భంగా వారిని పట్టించుకునే పరిస్థితి లేదని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్లో ఉన్న గ్రేడ్ 2 సూపర్వైజర్ పోస్టులు వెంటనే విడుదల చే యాలని, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు చందర్లపాడు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, ఎ స్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గోపీనాయక్, కాకాని సర ళ సుజాత, రాజలక్ష్మి, వనిత, శివ పార్వతి, లక్ష్మి నా యకులు తదితరులు పాల్గొన్నారు.

## అరాచకమే ఆదర్శంగా వైసీపీ పాలన

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట. ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి పేదలకు సేవ చేయడమే ఆదర్శంగా పని చేస్తుందని అది ఎన్టీఆర్ తమకు నేర్పిన సంస్కృతిని,కాని జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రశ్నించిన ప్రతి ఒక్కరి పై దాడులు,హత్యలు చేస్తూ అరాచకమే ఆదర్శంగా జగన్ తన పరిపాలనను కొనసాగిస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు విమర్శించారు.పట్టణంలోని స్థానిక ప్రకాష్ నగర్ నందు జరిగిన ప్రజా చైతన్య యాత్ర లో మాట్లాడుతూ బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల వారికి సంక్షేమ పథకాలు అందిస్తుంటే చంద్రబాబు అడ్డుపడుతున్నారని జగన్ మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అన్నారు.బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు కార్పొరేషన్ లోన్ లు ఎత్తి వేసింది జగన్ ప్రభుత్వం కాదా?అని డా.చదలవాడ ప్రశ్నించారు.బిసి కులాల వారికి ఆదరణ పథకం ద్వారా చేతి వృత్తుల కోసం చంద్రబాబు ఇచ్చే పరికరాలు, వాషింగ్ మిషన్లు ఇస్తే వాటిని రద్దు చేసింది జగన్ కాదా? అని అన్నారు.రజకులు,నాయి బ్రహ్మణులు, టైలర్ లు రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది ఉంటే జగన్ కేవలం 2.80 వేల మందికి మాత్రమే చేదోడు పథకం ఇచ్చి మోసం చేశారన్నారు.ఉద్యోగస్తులకు జగన్ చేస్తున్న అన్యాయం పై వారు రోడ్ ఎక్కి ఉద్యమం చేస్తే దానికి రాజకీయ రంగు పులుముతున్నారన్నారు. ఉద్యోగస్తులు మాదిరే అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వం పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, వారు కూడా ఆరు నెలల్లో రోడ్డు ఎక్కుతారన్నారు.ఇళ్ళ స్థలాల పేరుతో నరసరావుపేట ఎమ్మెల్యే,వైసీపీ నాయకులతో భూములను రైతుల వద్ద తక్కువ రేటుకు కొనుగోలు చేసి వాటిని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి కోట్లు దోచుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్ బాబు,రొంపిచర్ల మండలం పార్టీ అధ్యక్షులు వెన్న బాలకోటి రెడ్డి,పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు రావెల లక్ష్మీనారాయణ,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ,విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షులు పూదోట సునీల్,పూదోట రాయన్న,కామినేని అమర్నాథ్,వార్డు అధ్యక్షులు గణేష్ దుర్గ,మన్నన్ షరీఫ్,బడే బాబు,మబు,పీటర్ రాజు,మీరవాలి,రాష్ట్ర రైతు నాయకులు కడియం కోటి సుబ్బారావు,మొండితోక రామారావు,కోనేటి శ్రీనివాస్ రావు, ఆర్టీసీ చంద్ర,శ్రీరామినేని ప్రసాద్,పెరికాల రాయప్ప,పూదోట వంశీ,సుభాని,ఖలీల్,బంగారం టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



చల్లపల్లి మచిలీపట్నం జాతీయ రహదారిపై దాలిపర్రు అడ్డ రోడ్డు సమీపంలో పలుగుల గండి వంతెనపై పల్టీ కొట్టిన చెరకు లోడు లారీ

## జగనన్న వి.ఆర్.ఏ లను మోసం చేశారు: నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం



చిలకలూరిపేట:(ప్రజా పాలన)విఆర్ఏ లకు అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రూ 21 000 వేతనం ఇస్తానని, నామినీలను విఆర్ఏలుగా నియమిస్తామని 2017లో వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి జగన్ మాట తప్పి మడమ తిప్పారని నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట 10.02.2022 ఏపీ గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం చేపట్టిన దీక్షకు మద్దతుగా ప్రసంగించారు. తెలంగాణ లో 30 శాతం విఆర్ఏ లకు పీఆర్సీ అమలు చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్ మొండిచేయి చూపించడం సిగ్గుచేటన్నారు.21000 వేతనం ఇవ్వాలని ఇతర డిమాండ్ లు పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. దీక్షకు సంపూర్ణంగా మద్దత్తు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నేతలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీఆర్ఏల రిలే దీక్షలు



పొన్నూరు ఫిబ్రవరి10( ప్రజా పాలన ప్రతినిధి) :తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి తమకు న్యాయం చేయాలని పెదకాకాని తాసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏ ల మూడవ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింది. మూడవ రోజు దీక్షను మండల అధ్యక్షుడు నన్నపనేని శివాజీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల కనీస గౌరవ వేతనం 21 వేలు ఉండాలని 60 ఏళ్లు పైబడి చనిపోయిన వీఆర్వో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం వీఆర్ఏ సంఘాలతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీక్షలో మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.



# సుధీర్ బాబు నిర్మాణంలో మహేష్ బాబు



సూపర్ స్టార్ కృష్ణ ఫ్యామిలీ నుండి 'ఎస్ఎంఎస్' అనే సినిమాతో హీరోగా సుధీర్ బాబు ఎంట్రీ ఇచ్చి నేటికి సరిగ్గా పదేళ్లు అయ్యింది. కృష్ణ చిన్న కూతురు.. మహేష్ బాబు సోదరి భర్త అయిన సుధీర్ బాబుకు ఇండస్ట్రీలో ఎంట్రీ ఈజీగానే లభించినా ఆయన ఇన్నాళ్ల కెరీర్ లో చాలా ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. స్టార్ వారసత్వం అనేది ఎంట్రీ వరకు పనికి వస్తుంది కాని ఆ తర్వాత ఆ వారసుడు కష్టపడితేనే ఫలితం ఉంటుంది అనేది సుధీర్ బాబు విషయంలో కూడా మరోసారి నిరూపితం అయ్యింది. సుధీర్ బాబు మొదటి సినిమా నిరాశ పర్చడంతో తదుపరి సినిమా కోసం మరింత కష్టపడ్డాడు. యాక్టింగ్ వర్క్ షాప్ లకు వెళ్లడంతో పాటు డాన్స్ ల్లో మరియు మార్షల్ ఆర్ట్స్ పై శిక్షణ ఇలా ఎంతో కష్టపడి మరీ సుధీర్ బాబు ఒక స్థాయికి వచ్చాడు. ఆయన జర్నీలో మహేష్ బాబు మరియు కృష్ణల ప్రోత్సాహం ఉన్నా కూడా ఆయన కష్టం ఆయన్ను ఈ స్థాయికి తీసుకు వెళ్లింది అనడంలో సందేహం లేదు. సుధీర్ బాబు తన సినీ కెరీర్ 10 ఏళ్లు పూర్తి చేసుకున్న తర్వాత పలు ఆసక్తికర విషయాలను మీడియాతో షేర్ చేసుకున్నాడు. తన కెరీర్ ఆరంభంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. నా గురించి సినిమాటోగ్రాఫర్ మరియు ఆయన అసిస్టెంట్ అవహేళన చేస్తూ మాట్లాడుకోవడం విన్నాను. నా యొక్క లుక్ పట్ల కొన్ని కామెంట్స్ ను నేను పాజిటివ్ గా తీసుకుని ఛాలెంజ్ గా నన్ను నేను మార్చుకున్నాను. ప్రతి ఒక్క సినిమాలో కూడా ది బెస్ట్ ఇచ్చేందుకు నేను ప్రయత్నించాను. నా ఈ జర్నీలో నా కుటుంబ సభ్యులు.. నా దర్శకులు.. నా నిర్మాతలు.. నా సహ నటీ నటులు.. నన్ను విమర్శించిన వారు ఇలా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉంది. వారందరి వల్లే తాను పదేళ్ల కాలంను విజయవంతంగా పూర్తి చేసుకుని ఎన్నో మంచి సినిమాలు చేశాను అన్నాడు. మహేష్ బాబు తో అనుబంధం గురించి మరియు ఇద్దరి కాంబోలో సినిమా గురించి సుధీర్ బాబు మాట్లాడుతూ... నేను మహేష్ బాబుతో నటించేందుకు ఆసక్తిగా ఉన్నాను. మహేష్ సినిమాలో విలన్ గా నటించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను. మహేష్ తో ఫ్యామిలీ టైమ్ స్పెండ్ చేస్తూ ఉంటాం. చాలా కూల్ అండ్ ఎంటర్టైనింగ్ పర్సన్ అంటూ మహేష్ బాబు గురించి సుధీర్ బాబు అన్నాడు. ఇక మహేష్ బాబుతో సినిమా నిర్మించడం కోసం కూడా ఎదురు చూస్తున్నట్లుగా చెప్పుకొచ్చాడు. మంచి కథ తో వస్తే మహేష్ బాబుతో సినిమాను నిర్మిస్తానంటూ సుధీర్ బాబు చెప్పుకొచ్చాడు. ఆ కథ ఎప్పుడు వస్తుంది.. ఎవరి ద్వారా వస్తుందా అని అందరిలాగే నేను కూడా ఎదురు చూస్తున్నట్లుగా చెప్పుకొచ్చాడు.

# చరణ్ నెక్స్ట్ కి హీరోయిన్ ఫిక్స్ అయ్యిందా.?



ఇప్పుడు మన టాలీవుడ్ హీరోస్ లో సాలిడ్ లైనప్ సెట్ చేసుకున్న వారిలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ కూడా ఒకడు. మరి చరణ్ ఇప్పుడు చేసిన భారీ చిత్రం "రౌద్రం రణం రుధిరం" తర్వాత చరణ్ ఒకరిని మించి ఒకరు టాలెంటెడ్ దర్శకులతో సినిమాలు ఒకే చేస్తూ తన లైనప్ పై మరింత ఆసక్తిని నెలకొల్పాడు. అయితే ప్రస్తుతం ఇండియన్ జేమ్స్ కేమరూన్ శంకర్ తో ఒక భారీ సినిమా చేస్తున్న చరణ్ దీని తర్వాత టాలెంటెడ్ ఫిలిం మేకర్ గౌతమ్ తిన్ననూరితో ఒక భారీ యాక్షన్ ప్రాజెక్ట్ ని చేయనున్న సంగతి తెలిసిందే. మరి దీనికే హీరోయిన్ గా ఎవరు ఫిక్స్ అయ్యారు అనే టాక్ ఇప్పుడు వినిపిస్తుంది. మరి ఈ బజ్ ప్రకారం అయితే నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఎంపిక అయ్యినట్టుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంత వరకు నిజం అవుతుందో కాలమే నిర్ణయించాలి.

# చిన్న మహేష్ గా అప్పుడు కొడుకు ఇప్పుడు అల్లుడు





స్టార్ హీరోల సినిమాల్లో వారి చిన్నప్పటి పాత్రలు చేసే పిల్లలు భలే క్యూట్ గా ఉంటారు. వాళ్లను చూస్తుంటే పిల్లలు భలే ఉన్నారే అనిపిస్తూ ఉంటుంది. ఆ పిల్లల్లో ఎక్కువ శాతం సెలబ్రెటీ పిల్లలే ఉంటారు. స్టార్స్ సినిమాలో చిన్నప్పటి పాత్రల్లో నటించడం అంటే మామూలు విషయం కాదు. ఆ అవకాశం వచ్చి క్లిక్ అయితే మామూలుగా ఉండదు. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఇంద్ర సినిమాలో బుడ్డ ఇంద్ర సేనారెడ్డిగా నటించిన తేజ సజ్జ ఎంతటి గుర్తింపు దక్కించుకున్నాడో తెల్సిందే. ఇప్పటికి కూడా తేజ కు ఆ ఇమేజ్ కెరీర్ లో హెల్ప్ అవుతూనే ఉంది. అందుకే స్టార్ హీరోల సినిమాల్లో హీరో చిన్నప్పటి పాత్రలు చేసే అవకాశం ఎక్కువగా స్టార్ కిడ్స్ కు దక్కుతూ ఉంటాయి. మహేష్ బాబు నటించిన 'నేనొక్కడినే' సినిమా లో మహేష్ బాబు చిన్నప్పటి పాత్రలో ఆయన తనయుడు గౌతమ్ కృష్ణ నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమాతో గౌతమ్ కృష్ణ కు మంచి గుర్తింపు వచ్చింది. నేనొక్కడినే సినిమాలో గౌతమ్ పాత్ర నిడివి కాస్త ఎక్కువగానే ఉంటుంది. కనుక ప్రేక్షకుల్లో రిజిస్టర్ అయ్యాడు. ఇప్పటికి కూడా గౌతమ్ మళ్లీ ఎప్పుడు నటిస్తాడా అంటూ ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఆ సినిమాలో తన చిన్నప్పటి పాత్రలో గౌతమ్ ను నటింపజేసిన మహేష్ బాబు ఈసారి తన మేనల్లుడు చరిత్ ను బుల్లి మహేష్ బాబు గా చూపించబోతున్నాడట. సర్కారు వారి పాట సినిమా లో హీరో పాత్ర చిన్నప్పటి సన్నివేశాలు కీలకంగా ఉంటాయట. ఆ సన్నివేశాలే సినిమా కథ ఆరంభంకు నాందిలా ఉంటాయట. అందుకే ఆ సన్నివేశాల్లో నటించేందుకు గాను సుధీర్ బాబు తనయుడు అయిన చరిత్ ను ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయమై అనధికారికంగా వార్తలు వచ్చాయి. తాజాగా సుధీర్ బాబు ఆ విషయాన్ని క్లారిటీ ఇచ్చాడు. సుధీర్ బాబు సినీ రంగ ప్రవేశం జరిగి 10 ఏళ్లు పూర్తి అయిన సందర్బంగా మీడియాతో ముచ్చటించాడు. ఆ సమయంలో తన ఇద్దరు కొడుకులు కూడా సినిమాల్లో నటించడం ఆనందంగా ఉందన్నాడు. పెద్దబ్బాయి తన సినిమాలో నటించగా చిన్నబ్బాయి చరిత్ ఇప్పుడు సర్కారు వారి పాట సినిమాలో కనిపించబోతున్నాడని సుధీర్ బాబు చెప్పుకొచ్చాడు. వారు ఇద్దరు కూడా సినిమా లపై ఆసక్తి చూపిస్తూ ఉన్న కారణంగానే వారిని నటింపజేస్తున్నట్లుగా కూడా సుధీర్ బాబు చెప్పుకొచ్చారు. మహేష్ బాబు సినిమాతో చరిత్ తెరంగేట్రం చేయ బోతున్నాడు కనుక భవిష్యత్తులో మంచి స్టార్ అయ్యే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సర్కారు వారి పాట సినిమాకు పరశు రామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. త్వరలోనే తుది షెడ్యూల్ ను ముగించి మహేష్ బాబు తన తదుపరి సినిమా షూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నాడు. సర్కారు వారి పాట సినిమా సమ్మర్ లో విడుదల కాబోతున్న విషయం తెల్సిందే.

## డిజిటల్ ప్రీమియర్ కి సిద్ధమైన బంగార్రాజు!




తండ్రీ కొడుకులు అక్కినేని నాగార్జున, నాగ చైతన్య కలిసి బంగార్రాజు తో ఘన విజయం సాధించారు. సంక్రాంతికి విడుదలైన ఈ ఫాంటసీ డ్రామా ఓటిటి ప్లాట్ ఫారమ్‌లోకి ప్రవేశిస్తోంది. కళ్యాణ్ కృష్ణ కురసాల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫిబ్రవరి 18, 2022న జీ 5 ప్లాట్‌ఫారమ్‌లో డిజిటల్‌గా అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉందని దాదాపు ధృవీకరించబడింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. అనూప్ రూబెన్స్ సంగీతం, యువరాజ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాలో రమ్యకృష్ణ, కృతి శెట్టి కథానాయికలుగా నటించారు. డిజిటల్ ప్రీమియర్ గా వస్తున్న ఈ చిత్రం ఏ తరహా రెస్పాన్స్ ను రాబడుతుందో చూడాలి.

# రజనీ సార్ నా వెనకే ఉండటం చూసి షాక్ అయ్యాను!



తమిళనాట అజిత్ .. అరవింద్ స్వామి .. అబ్బాస్ కాకుండా అందగాడుగా మంచి మార్కులు కొట్టేసిన మరో హీరో ఉన్నాడు. ఆ హీరో పేరే శ్రీకాంత్. 'రోజాపూలు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు ఈ హీరో పరిచయమయ్యాడు. అయితే తెలుగులో శ్రీకాంత్ హీరోగా ఉండటంతో ఆడియన్స్ కన్ఫ్యూజ్ అవుతారనే ఉద్దేశంతో ఆయన ఇక్కడ తన పేరును శ్రీరామ్ గా మార్చుకున్నాడు. అలా తమిళంలో శ్రీకాంత్ గా .. తెలుగులో శ్రీరామ్ గా సినిమాలు చేస్తూ వెళుతున్నాడు. చాలా కాలం క్రితం తెలుగులో హీరోగా ఆయన చేసిన 'ఒకరికి ఒకరు' సినిమా యూత్ ను ఒక రేంజ్ లో ఆకట్టుకుంది. ఇక ఆ మధ్య ఆయన 'ఆడవారి మాటలకు అర్థాలు వేరులే' సినిమాలోను మంచి రోల్ చేశాడు. తమిళంలో గట్టి పోటీ ఉన్నప్పటికీ తన ప్రత్యేకతను చాటుతూ ముందుకు వెళుతున్నాడు. తాజాగా ఆయన 'ఆలీతో సరదాగా' కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ షోలో ఆయన ఆలీ అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలిస్తూ సందడి చేశాడు. "మా నాన్న తెలుగువారు .. అమ్మ గారిది కుంభకోణం. అందువలన నాన్నతో తెలుగులోను .. అమ్మతో తమిళంలోను మాట్లాడుతూ ఉంటాను. ఇక నేను పెళ్లి చేసుకున్న అమ్మాయి .. తెలుగు అమ్మాయినే. తాను సిట్టు అంటే సిట్టు .. స్టాండ్ అంటే స్టాండు. అని శ్రీరామ్ అనగానే "అబ్బా నేనే అనుకున్నా .. వెల్ కమ్ మై క్లబ్ " అంటూ ఆలీ నవ్వులు పూయించాడు. శ్రీరామ్ మాట్లాడుతూ .. "రసూల్ డైరెక్షన్ లో 'ఒకరికి ఒకరు' చేశాను. అప్పట్లో ఆయన చాలా హ్యాండ్సమ్ గా ఉండేవాడు. ఆ సినిమా సమయంలో హీరోయిన్ హీరో కి పడుతుందా? డైరెక్టర్ కి పడుతుందా? అని నాకు డౌటుగా ఉండేది. ఆ సినిమాలో సుబ్బలక్ష్మి అనే పాటలో ఇంటిపేర్లు గుర్తుపెట్టుకోలేక చాలా కష్టపడ్డాను. ఒకసారి రామోజీ ఫిల్మ్ సిటీలో నా సినిమా షూటింగు జరుగుతోంది. నేను మానిటర్ చూస్తుండగా రజనీ సార్ మ్యాజిక్ లా ఎక్కడి నుంచో వచ్చి వెనకి నుంచి వాటేసుకున్నారు. నేను షాక్ తో చూస్తుండగా "ఏయ్ శ్రీకాంత్ ఎలా ఉన్నావు .. బాగున్నావా? ఈ లుక్ ఎలా ఉంది? ఈ లుక్ గురించి బయట అందరూ ఏమనుకుంటున్నారు? అని అడిగారు. "మీకేంటి సార్ .. మీరు ఎలా ఉన్నా సూపర్ గానే ఉంటారు" అన్నాను నేను'' అంటూ చెప్పుకొచ్చాడు. ఆ తరువాత ఒక షూటింగు సమయంలో తనకి జరిగిన ఫైర్ యాక్సిడెంట్ గురించి ఆయన చెప్పాడు. పూర్తి ఎపిసోడ్ లో ఈ అంశం మరింత ఆసక్తిని రేకెత్తిస్తుందని చెప్పచ్చు.

# 'టీజే టిల్లు' సక్సెస్ క్రెడిట్ సిద్దూకు రాదా?




ఎల్బీడబ్ల్యూ సినిమాతో హీరోగా మారాడు సిద్ధు జొన్నలగడ్డ. ఈ మూవీ సక్సెస్ కావడంతో మెయిన్ లీడ్ గా కొన్ని ప్రయత్నాలు చేశాడు. కానీ అవేవీ వర్కవుట్ కాలేదు. ఆ తరువాత మళ్లీ ప్రవీణ్ సత్తారు చేసిన గుంటూర్ టాకీస్ సిద్ధూకు మళ్లీ హిట్ ఇచ్చింది. రాజశేఖర్ నటించిన కల్కిలో విలన్ ఛాయలున్న శేఖర్ బాబు పాత్రలో నటించాడు. ఆ తరువాత మళ్లీ హీరోగా ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఈ క్రమంలో సిద్దూ జొన్నలగడ్డ చేసిన కృష్ణ మిస్ లీలా మా వింత గాథ వినుమా వంటి చిత్రాల్లో నటించాడు. నటుడిగా మంచి అవకాశాలు దక్కపోవడంతో గుంటూర్ టాకీస్ చిత్రంతో రైటర్ గానూ మారిపోయాడు. ఈ చిత్రానికి కథ మాటలు అందించడమే కాకుండా గాయకుడిగా కూడా మారాడు సిద్దూ. రైటర్ గా చేసిన తొలి ప్రయత్నం మంచి ఫలితాన్ని అందించడంతో తను హీరోగా నటించే చిత్రానికి తానే రైటర్ అయ్యాడు. ఆ తరువాత ఇదే పంథాను కృష్ణ మిస్ లీలా మా వింత గాథ వినుమా వంటి చిత్రాలకు ఫాలో అయ్యాడు. సిద్దూ జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం డీజే టిల్లు. ఈ నెల 12న థియేటర్లలో సందడి చేయబోతోంది. విమల్ కృష్ణ దర్శకత్వం వహించారు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. నేహాశెట్టి హీరోయిన్ గా నటించిన ఈ మూవీ టీజర్ ట్రైలర్ లిరికల్ వీడియోస్ ఇప్పటికే సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. తెలంగాణ స్లాంగ్ లో హీరో క్యారెక్టర్ ని మలిచిన తీరు మధ్య తరగతి యువకుడిగా సిద్దూ జొన్నలగడ్డ కనిపించిన విధానం యూత్ని బాగా ఎట్రాక్ట్ చేస్తోంది. అంతే కాకుండా తమన్ అందించిన నేపథ్య సంగీతం శ్రీచరణ్ పాకాల రామ్ మిర్యాల అందించిన సాంగ్స్ సినిమాకు ప్లస్ గా మారాయి. అంతే కాకుండా ఇటీవల హీరోయిన్ పుట్టుమచ్చల వివాదం హీరో హీరోయిన్ ల లిప్ లాక్ ఇద్దరి మధ్య కుదిరిన కెమిస్ట్రీ వెరసి డీజే టిల్లుని వార్తల్లో నిలిపింది. సోషల్ మీడియాలో సినిమాని వైరల్ అయ్యేలా చేసింది. సిద్దూ జొన్నలగడ్డ నటించిన గత చిత్రాలతో పోలిస్తే డీజే టిల్లు సోషల్ మీడియాలో పుట్టుమచ్చల వివాదం కారణంగా వైరల్ కావడంతో సినిమాపై మరింత క్రేజ్ పెరిగింది. ఈ మూవీతో హీరో సిద్దూ జొన్నలగడ్డ కు బ్రేక్ లభించడం గ్యారంటీ కానీ ఆ క్రెడిట్ మాత్రం హీరోయిన్ నేహా శెట్టికు చెందుకుందనే టాక్ ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ మూవీకి కూడా సిద్దూ జొన్నలగడ్డ రైటర్ గా వ్యవహరించారు. దర్శకుడు విమల్ కృష్ణతో కలిసి ఈ చిత్రానికి రచయితగా తన వంతు సహకారాన్ని అందించాడు. తనకు బ్రేక్ రావాలని శ్రమించాడు సిద్దూ. అయితే ఈ మూవీ సక్సెస్ క్రెడిట్ మాత్రం హీరోయిన్ నేహా శెట్టి ఖాతాలోకి వెళ్లిబోతోంది.


## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed and published at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com